విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

సోమవారం 28।ఏప్రిల్। 2025 8 పేజీలు

- యూపీ స్కూళ్లకు ఎస్‌జీటీలే దిక్కు
- ఉపాధ్యాయులు గరంగరం

ప్రాథమిక పాఠశాలలపై వివక్ష

'ప్రాథమిక పాఠశాలలకు ఎస్.జి.టి.ల కేటాయింపులో విద్యాశాఖ అధికారులు తీవ్ర వివక్ష చూపుతున్నారు.మోడల్ ప్రైమరీ పాఠశాలలు, హైస్కూళ్ళ లోని ప్రాథమిక తరగతులకు ప్రతి 10మందికి ఒకరు చొప్పున ఉపాధ్యాయులను కేటాయించారు.అదే ఫౌండేషన్ పాఠశాలలు, బేసిక్ ప్రైమరీ స్కూళ్లలో విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి 30 మందికి ఒక ఎస్.జి.టి.ని ఇవ్వడం ఇది ఎక్కడి హేతుబద్ధత అన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.హైస్కూళ్ళలో అయితే మరీ విడ్డూరంగా పదిమంది విద్యార్థులకే ఇద్దరు టీచర్లను కేటాయించడంలోని ఔచిత్యాన్ని టీచర్లు ప్రశ్నిస్తున్నారు.ప్రాథమిక తరగతులు ఉన్న పాఠశాల పేరు ఏదైనా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా టీచర్లను కేటాయించాలని తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు కోరుతున్నారు.'

విశాలాంధ్ర బ్యూరో - ఏలూరు : జిల్లాలో ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణపై గందరగోళం నెలకొంది. వివాదాస్పద జి.ఓ. 117 అనంతరం పాఠశాలల పునర్వ్యవస్థీకరణ,ఉపాధ్యాయుల పునర్విభజన విషయంలో ఇంకా సందిగ్ధం కొనసాగుతోంది.పాఠశాల విద్యాశాఖ అధికారులు పూటకో నిర్ణయం తీసుకుంటూ ఇబ్బందికర పరిస్థితులను సృష్టిస్తున్నారు. పాఠశాలల ఏర్పాటు, ఉపాధ్యాయుల కేటాయింపులకు సంబంధించి ఇప్పటికి మూడు సార్లు నిబంధనలు మారిపోవడంతో ఈ ప్రక్రియ ఒక కొలిక్కిరాలేదు. విద్యార్థుల ఎన్రోల్మెంట్ డ్రైవ్ ప్రారంభమైనప్పటికీ పాఠశాలలపై ఇంకా ఒక స్పష్టత కరువైంది.117 జీవోను రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో సంబరపడిన ఉపాధ్యాయులకు అనంతరం జరుగుతున్న పరిణామాలు ఆందోళనకు గురిచేస్తున్నాయి.పాఠశాలలకు టీచర్లను కేటాయించడంలో హేతుబద్ధత లోపించిందని ఉపాధ్యాయ సంఘాల నేతలు మండిపడుతున్నారు. ప్రాథమిక స్థాయిలో 1 నుంచి 5 తరగతుల పాఠశాలలకు టీచర్ల కేటాయింపులో వివక్షతను వేలెత్తి చూపుతున్నారు. యూపీ స్కూళ్ళు సెకండరీ గ్రేడ్ ల కేటాయింపు పట్ల కూడా టీచర్లు బగ్గుమంటున్నారు.3,4,5, తరగతులను తొలగిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం కొన్ని హైస్కూళ్లలో 1నుంచి10 తరగతులు నిర్వహించేందుకు పూనుకోవడాన్ని వ్యతిరేకిస్తున్నారు.

పోస్టుల కేటాయింపులో వివక్ష....

ప్రాథమిక స్థాయిలో 1 నుంచి 5 తరగతుల విద్యా ర్థులకు వివిధ పేర్లతో ఏర్పాటు చేస్తున్న ప్రాథమిక పాఠశాలలకు టీచర్ల కేటాయింపులు హేతుబద్ధత పూర్తిగా లోపించింది. ప్రభుత్వ మానస పుత్రికగా ఏర్పాటు అవు తున్న మోడల్ ప్రైమరీ స్కూళ్ళు,హై స్కూళ్ళలో1 నుంచి 5 తరగతులకు టీచర్ల కేటాయింపులు చూపిన శ్రద్ధ ఇతర పాఠశాలల పట్ల ప్రదర్శించకుండా వివక్ష చూపుతున్నారన్న విమర్శలు వస్తున్నాయి. 1,2,తరగతులు ఉండే ఫౌండేషన్ స్కూళ్లకు 1 నుంచి 30 మంది విద్యార్థుల వరకు 1 ఎస్.జి.టి.,31 నుంచి 60 మందికి ఇద్దరు ఎస్.జి.టి.లను కేటాయిస్తున్నారు.1నుంచి 5 తరగతుల విద్యార్థులు ఉండే బేసిక్ ప్రైమరీ స్కూళ్లకు 1 నుంచి 20 మంది వరకు, 1 ఎస్.జి.టి.21 నుంచి 60 మంది వరకు ఇద్దరు ఎస్.జి.టి.లను నియమిస్తారు.మోడల్ ప్రైమరీ స్కూళ్లకు 59 మంది విద్యార్థుల వరకు 1 ప్రైమరీ స్కూలు హెచ్ ఎం,3ఎస్. జి.టి.లను నుంచి 150 మంది విద్యార్థులు ఉన్న మోడల్ ప్రైమరీ స్కూళ్ళ కు 1 ప్రైమరీ స్కూలు, హెచ్ఎం, నలుగురు ఎస్.జి.టి.లను ఇస్తున్నారు.150 మంది విద్యార్థుల తర్వాత ప్రతి 30 మందికి ఒక ఎస్.జి.టి. పోస్ట్ అదనంగా కేటాయిస్తారు. ఎస్.జి.టి.లు మిగులుగా ఉంటే 120 నుంచి 150 విద్యార్థులకి ఒక ఎస్.జి.టి.ని అదనంగా

▶మిగతా 2లో

సోషలిస్టు రాజ్యమే లక్ష్యం

విశాలాంధ్ర - ఏలూరు : దేశంలో సోషలిస్టు రాజ్యమే లక్ష్యంగా భారత కమ్యూనిస్టు పార్టీ పనిచేస్తుందని సీపీఐ, ఏఐటీయుసి నాయకులు ఆర్ శ్రీనివాస్ డాంగే, పి కిషోర్ అన్నారు. ఆదివారం సీపీఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవన్ లో మేడే సందర్భంగా నిర్వహించిన జిల్లా ఓపెన్ చెస్ టోర్నమెంట్ రెండో రోజు గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆర్ శ్రీనివాస్ డాంగే అధ్యక్షత జరిగింది. ఈ సభలో ఆర్. శ్రీనివాస్ డాంగే, పి. కిషోర్ మాట్లాడుతూ సీపీఐ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తవుతుందని, ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా వందేళ్ళ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వార్షికోత్సవం, ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా ఏలూరులో క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెండు రోజులుగా సీపీఐ ఆఫీసులో జిల్లా ఓపెన్ చెస్ టోర్నమెంట్ జరిగిందని తెలిపారు. కమ్యూనిస్టు నాయకులు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడి ఏళ్ల తర బడి జైల్లో జీవితం

▶మిగతా 2లో

మేడే ఘనంగా జరుపుకోవాలి

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు

విశాలాంధ్ర - తణుకు : అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడేను కార్మికులు 8 గంటల పని హక్కు పరిరక్షణా దినోత్స వంగా ఘనంగా జరుపుకోవాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు, స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆఫ్ అక్కమాంబ టెక్స్ టైల్స్ ఉపాధ్యక్షుడు కోనాల భీమారావు పిలుపునిచ్చారు. ఆదివారం తణుకు అక్కమాంబ టెక్స్ టైల్స్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో జరిగిన యూనియన్ కమిటీ సమావే శానికి భీమారావు అధ్యక్షత వహించి మాట్లా డారు. మేడే సందర్బంగా అన్ని కార్మిక సం ఘాలు అరుణపతాకాలు ఆవిష్కరించి ర్యాలీలు, సభలు నిర్వహించి మేడే ఉద్యమ పోరాట చరిత్ర వివరించాలన్నారు. కార్మికులు పోరాడి సాధించు కున్న 8 గంటల పని, 44 కార్మిక చట్టాలు పరిరక్షణకు నినదించాలన్నారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లు రద్దు కోరుతూ మే 20 న కేంద్ర కార్మిక సంఘాలు తలపెట్టిన దేశ వ్యాపిత సార్వ త్రిక సమ్మె విజయవంతానికి మేడే సభల్లో కార్మికులను చైతన్యం చేసి సమ్మెకు సన్న ద్ధం చేయాలన్నారు. యూనియన్ కార్యదర్శి అనంత త్రివిక్ర మరావు, ఉపాధ్యక్షులు దేవ పెద్దిరాజు, కనకారావు కోశాధికారి ఎ.గోపాలకృష్ణ, పాపారావు తదితరులు మాట్లాడారు.

పోరాటయోధుడు దాసరి

సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు చలసాని వెంకట రామారావు

విశాలాంధ్ర - నూజివీడు టౌన్ : బడుగు, బలహీన, అణగారిన వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన అమరజీవి దాసరి నాగభూషణరావని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు చలసాని వెంకట రామారావు పేర్కొన్నారు. దాసరి నాగభూషణరావు 17వ వర్ధంతిని పురస్కరించుకుని సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో దాసరి చిత్రపటానికి పూలుమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చలసాని మాట్లాడుతూ సమ సమాజమే లక్ష్యంగా నీతి నిజాయితీతో నిర్మాణ దక్షత కలిగిన పోరాట యోధులు అన్నారు. నూజివీడు నియోజకవర్గం పరిధిలో వేలాది ఎకరాలకు బంజర భూములను పేద ప్రజలకు అందించడంలో

▶మిగతా 2లో

గంగపుత్రుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- వేట నిషేధ భృతి రూ.20 వేలకు పెంపు హర్షణీయం
- మంత్రి వాసంశెట్టి సుభాష్

విశాలాంధ్ర - కాకినాడ, రామచంద్రపురం : కూటమి ప్రభుత్వం గంగపుత్రులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఇచ్చే భ్రుతి రూ.10 వేల నుండి 20 వేలకు పెంచుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం ముదావహమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఈ సంవత్సరం ఏప్రిల్ 15 నుండి జూన్ 14 వరకు అంటే 61 రోజుల పాటు ఉండే చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకారులు వేటకు వెళ్ళకుండా ఇంటికే పరిమితం కావలసి ఉంటుందని, ఆ సమయంలో మత్స్యకారుల జీవనం కోసం, వారి కుటుంబాలకు ఇచ్చే భ్రుతిని రెట్టింపు చేస్తామని గత ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడిన కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని

▶మిగతా 2లో

పీజీఆర్ఎస్‌కు అధికారులు తప్పనిసరిగా హజరు కావాలి

- కలెక్టర్ ప్రశాంతి

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : ప్రతి సోమవారం ప్రజా సమస్యలు పరిష్కార కోసం నిర్వహిస్తున్న పిజిఆం "ఎస్ కార్యక్రమం ఏప్రియల్ 28 వ తేదీ సోమవారం యధావిధిగా కలక్టరేట్ , డివిజన్, మండల కేంద్రంలో, మునిసిపల్ కార్పొరేషన్ పురపాలక సంఘం పరిధిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టరేట్లో అదే విధంగా డివిజన్, మునిసి పల్, మండల కేంద్రం లో ఉదయం 10.00 నుంచి మ.1.00 వరకు ప్రజల నుంచి పీజీఆర్ఎస్ అర్జీలను స్వీక రిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక అధికారులు , జిల్లా, డివిజన్ మండల, మునిసిపల్ క్షేత్ర స్థాయి అధికారులు తప్పనిసరిగా హజరు కావాలని స్పష్టం చేశారు. ప్రజలు వ్యయ ప్రయసలుపడి ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చి ఫిర్యాదు చేయకుండా 1100 టోల్ ఫ్రీ నెంబర్‌కు నేరుగా తమ సమస్యలను తెలియ చేయడం ద్వారా కూడా పరిష్కారం అయ్యే దిశగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలియ చేశారు. సత్వర పౌర సేవలను పొందేందుకు ప్రభుత్వం అమలులోకి తీసుకుని వొచ్చిన వాట్సాప్ గవర్నెన్స్ నెంబర్ 9552300009 ను తమ సెల్ ఫోన్లలో నిక్షిప్తం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

పోరాటయోధుడు దాసరి

(మొదటిపేజీ తరువాయి)

పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి చాట్ల పుల్లారావు, త్రివిధ పాఠశాల ప్రిన్సిపల్ నబినేని శ్రీనివాసరావు, సీపీఐ పట్టణ నాయకులు పల్లె ప్రవీణ్ కుమార్, హెచ్.పీ గ్యాస్ యూనియన్ నాయకులు కే వేణుగోపాలరావు, బి వెంకటేశ్వరరావు, మొకా యూనియన్ అధ్యక్షులు మాదిరెడ్డి శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి కోలా రామ్మూర్తి, నూజివీడు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు తోట వెంకటరావు, కార్యదర్శి వాకా రామ్మోహన్రావు, భరతనాట్యం మాస్టారు వేంపాటి మోహన్రావు, కెవి శేషయ్య మాస్టారు, చలసాని వీరభద్రరావు, పిఐసిఎస్ నాయకులు ఒగ్గు ముఖర్జీ, బుల్లి పాము గ్రేసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకుని మహిళ ఆత్మహత్య

విశాలాంధ్ర – లింగ పాలెం : లింగపాలెంలో చించి లేటి పద్మావతి (25) ఉరివేసు కొని ఆత్మహత్య చేసుకున్న సం ఘటన జరిగింది. తన కుమార్తె అనారోగ్యంతో బాధపడుతూ భరించలేక ఆత్మహత్య చేసుకు న్నట్లు మృతురాలు తండ్రి తెలి పినట్లు పోలీసులు తెలిపారు. మృతిరాలుకు భర్త, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భర్త కోడి మాంసం వ్యాపారం చేస్తుం టాడు. ధర్మాజీగూడెం పోలీ సులు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేశారు.

మత్స్యకారుల హామీ నెరవేర్చాం
మంత్రి కొలుసు పార్థసారథి

విశాలాంధ్ర - నూజివీడు టౌన్ : ఎన్ని కల్లో మత్స్యకారులకు ఇచ్చిన హామీ మేరకు వేట నిషేధ సమయంలో మత్స్య కారులకు ఇచ్చే ఆర్థిక సాయంను రెట్టింపు చేసి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని, రాష్ట్ర నిర్మాణ సమాచార పౌర సంబం ధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. మత్స్యకార గ్రామాలకు గ్రామాలు టీడీపీకి అండగా నిల బడ్డాయని, వెనుకబడిన వర్గాల సంక్షేమం తెలుగుదేశం ధ్యేయ మన్నారు. సముద్రంలో వేట నిషేధ సమయంలో మత్స్యకారులు ఇబ్బందులు పడకుండా ఆర్థిక సాయం చేయాలని నిర్ణయిం చామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేట విరామ సమ యంలో మత్స్యకారులకు ఆర్థిక సాయాన్ని రూ.10వేల నుంచి రూ.20వే లకు పెంచామన్నారు. ప్రజలందరికీ సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. మత్స్యకారులు చేపల వేట సమయంలో మరణిస్తే రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తున్నామని, వేటకు వెళ్లే బోట్లకు లీటర్ డీజిల్‌పై రూ.9 సబ్సి డీ ఇస్తున్నామన్నారు. కొల్లేరు మండలాల్లోని కేవలం చేపల వేట పై జీవనం సాగించే ఎంతోమంది మత్స్యకారులు ఈపథకం ద్వారా లబ్ధి పొందుతున్నారన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉం డా లంటే చేపలు వినియోగం పెరగాలని మంత్రి చెప్పారు.

గుడివాడ రైల్వే స్టేషన్‌లో పోలీసుల తనిఖీ

విశాలాంధ్ర - గుడివాడ : గుడివాడ రైల్వే స్టేషన్‌లో ఆది వారం గుడివాడ రైల్వే పోలీసులు, గుడివాడ లా అండ్ ఆర్డర్ పోలీ సులు మచిలీపట్నం నుండి వచ్చిన బాంబు డిక్టెటింగ్ పార్టీతో కలిసి ప్రత్యేకంగా తనిఖీలు చేశారు. రైలుబండ్లలో జరుగుతున్న దొంగతనాలు పట్ల ప్రజలకు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. డ్రోన్ కెమెరాలతో గుడివాడ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలను పర్యవేక్షించారు. గుడివాడ రైల్వే ఎస్ ఐ మహబూబ్ షరీఫ్ మాట్లాడుతూ రైలుబండ్లలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కృష్ణాజిల్లా లా అండ్ ఆర్డర్ పోలీస్‌తో కలిసి సంయుక్తంగా తనిఖీలు నిర్వహించామన్నారు .

పాఠశాలలపై వివక్ష

(మొదటిపేజీ తరువాయి)

ఇస్తారు. ప్రైమరీ స్కూలు హెచ్ఎం పోస్టులేని మోడల్ ప్రైమరీ స్కూళ్లకు మిగులుగా ఉన్న ఉన్న స్కూల్ అసిస్టెంట్లను హెచ్ఎంలుగా నియమిం చనున్నారు. ప్రాథమిక పాఠశాలలో 1 నుంచి 5 తరగతులకు బేసిక్ ప్రైమరీ స్కూలు, మోడల్ ప్రైమరీ స్కూలు నిబంధనల ప్రకారం ఎస్.జీ. టి.లను కేటాయిస్తారు. హైస్కూళ్ళలోని 1 నుంచి 5 తరగతులకు పది మంది విద్యార్థుల వరకు ఇద్దరు ఎస్.జి.టి.లు,11 నుంచి 30 మందికి మూడు ఎస్.జి.టి.లు 31 నుంచి 40 మందికి నాలుగు ఎస్.జి.టి.లను మంది పైన ఉంటే ఒక హెచ్.ఎం,4 ఎస్. జి.టి. లను కేటాయిస్తున్నారు.

ఎస్.జి.టి.లే దిక్కు...

ప్రాథమిక పాఠశాలలో చదువు తున్న 6,7,8, తరగతుల విద్యార్థులకు వచ్చే విద్యా సం వత్సరం నుంచి సెకండ్ గ్రేడ్ టీచర్లు మాత్రమే బోధించనున్నారు. ప్రస్తుతం యుపి స్కూళ్లలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్లను మిగులు టీచ ర్లుగా గుర్తించి వారిని అవసరం ఉన్న హైస్కూ ళ్ళకు సర్దుబాటు చేయనున్నారు. 6,7,8 విద్యార్థు లకు స్కూల్ అసిస్టెంట్లు బోధిస్తుండగా, యూపీ స్కూళ్లలో మాత్రం ఎస్.జి.టి.లే పాఠాలు చెప్ప నున్నారు. అదే యూపీ స్కూళ్లకు అరకొరగా ఎస్.జి.టి.లను కేటాయిస్తున్నారు. 1 నుంచి10 మందికి ఒక ఎస్.జి.టి. 11 నుంచి 30 మందికి ఇద్దరు, 31 నుంచి 140 మంది విద్యార్థులకి 4గురు, 141 నుంచి 175 మందికి ఐదుగురు, ఎస్. జి.టి.లను కేటాయిస్తున్నారు. 30 మంది లోపు విద్యార్థులు ఉన్న యూపీ స్కూళ్ళ ను పరిగణనలోకి తీసుకుంటే ఇద్దరు ఎస్.జి.టి.లు, 6,7,8, తరగతులకు ఒక్కో దానిలో 7సబ్జెక్టులు బోధించడం సాధ్యమా అన్న ప్రశ్నలు ఉత్పన్న మవుతున్నాయి. విద్యార్థులకు నాణ్యమైన గుణా త్మక విద్యను అందిస్తామంటున్న ప్రభుత్వ ప్రక టనకు, వాస్తవ పరిస్థితులకు వంతన లేకుండా పోయింది. ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్సరానికి గల స్పష్ట మైన వైఖరితో నిర్ణయాలు తీసుకొని విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

సోషలిస్టు రాజ్యమే

(మొదటిపేజీ తరువాయి)

గడిపారని గుర్తు చేశారు. దేశానికి స్వాతం త్రం వచ్చి 75 ఏళ్లు దాటినా దేశంలో పేదరికం, నిరుద్యోగం, సామాజిక, ఆర్థిక అసమానతలు తొలగిపో లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో సోషలిస్టు రాజ్యస్థాపనే లక్ష్యంగా భారత కమ్యూ నిస్టు పార్టీ పనిచేస్తుందని తెలిపారు. దేశవ్యాప్తం గా పాలకులు అవలంబిస్తున్న మతోన్మాద, వ్యవ సాయ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ పోరా డుతుందన్నారు. జిల్లా ఓపెన్ చెస్ టోర్నమెంట్ పోటీల్లో పాల్గొని, సహకరించిన అందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో ఏఐటియుసి ఏలూరు నగర కార్యదర్శి అప్పల రాజు, నాయకులు జగన్నాధ రావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాస్, టోర్నమెంట్ కు చీఫ్ ఆర్బిటర్ గా కృష్ణకుమారి, ఆర్బిటర్ సూర్యనారాయణ, కోచ్ లక్ష్మణరావు, సహాయకులు లక్ష్మీ పాల్గొన్నారు.

జిల్లా ఓపెన్ చెస్ టోర్నమెంట్లో విజేతలు వీరే...

జిల్లా ఓపెన్ చెస్ టోర్నమెంట్లో చాంపియన్ గా కె ఎస్ ఎస్. కార్తీక నిలిచారని, తరువాత టాప్ 5లో కె ఓంకార్, ఎం నాగరాజు, జి అఖిల సాయి పుండరీనాథ్, ఎం.కుశాంక్ శ్రీ విశ్వ విజేతలు అయ్యారని, వివిధ ఏజ్ గ్రూపుల్లో మరో 20 మంది గెలుపొందారని, ఐదుగురికి కన్సలేషన్ బహుమతులు అందజేశామని తెలిపారు.

గంగపుత్రుల సంక్షేమమే

(మొదటిపేజీ తరువాయి)

1,29,178 మంది మత్స్యకార కుటుంబాలకు లబ్ధి చేకూరుస్తుందని అన్నారు. అంతేకాకుండా, మత్యకారులకు నేరుగా వారి ఖాతాల్లో రూ.20 వేలు చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం రూ.259 కోట్లు జమచేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకాకుళం జిల్లాలో చేపట్టడం సంతోషంగా ఉందని అన్నారు. అలాగే 2014-19 మధ్య కాలంలో మత్స్యకారులకు వలలు, పడవలు, ఐస్ బాక్సులు రాయితీలపై ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. చేపల వేట సమయంలో మత్స్యకారులు మరణిస్తే రూ.10 లక్షల రూపాయల పరిహారం చెల్లిస్తున్నామని, వేటకు వెళ్ళే మర పడవలకు 3 వేల లీటర్లు,(మోటార్ బోట్లకు 300 లీటర్ల చొప్పున) లీటర్‌కు 9 రూపాయల చొప్పున డీజిల్ రాయితీ ఇస్తున్నారని అన్నారు. మత్స్యకారులు ఎక్కువగా ఉన్న మన రాష్ట్రంలో ఇలాంటి ప్రభుత్వ చర్యల వలన వారు ఆర్థికంగా నిలదొక్కుకుంటారని మంత్రి సుభాష్ అన్నారు. మన రాష్ట్రంలో 555 మత్స్య గ్రామాలు ఉన్నాయని, మత్స్య ఉత్పత్తుల ద్వారా 16.50 లక్షల మంది ఉపాధి పొందుతున్నారు అన్నారు. దేశంలో ఉత్పత్తి అయ్యే మత్స్య సంపదలో 29 శాతం ఉండగా, 32 శాతం ఉత్పత్తులు ఎగుమతులు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం కంటే మిన్నగా మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందనటంలో ఎలాంటి సందేహం లేదని మంత్రి సుభాష్ వెల్లడించారు.

సీపీఐ మండల మహాసభ జయప్రదం చేయండి

విశాలాంధ్ర - వేలేరుపాడు : భారత కమ్యూనిస్టు పార్టీ 17వ వేలేరుపాడు మండల మహాసభను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి బాడిశ రాము ఆదివారం ఓ ప్రక టనలో కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. అనేక పోరాటాలకు నాంది పలికి ప్రజా సమస్యల పరిష్కారం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ అలుపెరగని పోరాటాలు చేసిందన్నారు. ఈ ప్రాంత ప్రజ లకు సిపిఐ అండగా నిలిచిందన్నారు. మండల మహాసభలో భవిష్యత్ కార్యాచరణతో పాటు పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు పలు నిర్ణ యాలు చేస్తారన్నారు. అధిక సంఖ్యలో మండలంలోని కార్యకర్త లు పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని కోరారు.

నేడు యధావిధిగా మీకోసం
కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర - భీమవరం : ప్రజా సమస్యల పరిష్కారవేదిక (పిజిఆర్ఎస్) మీకోసం నేడు సోమవారం యదావిధిగా పనిచేస్తుందని కలెక్టర్ చదలవాడ నాగరాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "1100 మీకోసం కాల్ సెంటర్" ద్వారా కూడా పిర్యాదులను నమోదు చేయుట, నమో దు అయిన ఫిర్యాదుల స్థితిని, సమాచారమును తెలుసుకొనుట కు , ఫిర్యాదు సాధారణ విచారణ కోసం సదరు కాల్ సెంటర్ ను ఉపయోగించుకోవచ్చని సూచించారు. ప్రతి రెవెన్యూ డివిజన్లో రెవెన్యూ డివిజన్ అధికారులు, అన్ని శాఖల డివిజన్ స్థాయి అధికారులు, ఆయా మండలాల్లో తహశీల్దారులు, ఎండి ఒలు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, అన్ని మున్సిపాలిటీల్లో మున్సిపల్ కమిషనర్లు, అన్ని శాఖల మున్సిపల్ స్థాయి అధికారులు మీకోసం కార్యక్రమము నిర్వహించి ప్రజా సమస్యలపై పిర్యాదులు స్వీకరిస్తారని ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఫ్యాన్‌కు ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

విశాలాంధ్ర- టి నరసాపురం : ఫ్యాన్ కు ఉరివేసుకుని యువకుడు ఆత్మహత్య కు పాల్పడిన సంఘటన మండలంలో ఆదివారం చోటు చేసు కుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వల్లంపట్ల పం చాయతీలోని తిరుపతి పాడు గ్రామానికి చెందిన సుల కానికి పూర్ణ సాయి పవన్ (22) పదవ తరగతి వరకు చది వాడు. చదువు మాని వ్యవసాయం, ట్రాక్టర్ పనులకు వెళుతు న్నాడు. ఈ నేపథ్యంలో ప్రతి రోజూ రాత్రి వేళల్లో ఇంటికి ఆల స్యంగా వస్తున్నాడని తండ్రి సిద్ధిరాజు మందలించడంతో మనస్తా పానికి గురైన సాయి పవన్ ఇంటిలోని ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తల్లి జ్యోతి ఫిర్యాదుతో ఎస్ఐ ఎం జయబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆక్రమణల తొలగింపులో బేదాభిప్రాయం లేదు



విశాలాంధ్ర - కాళ్ళ : పంట, మురుగు కాలువల రోడ్డు వెంబడి ఉన్న ప్రభుత్వభూమి ఆక్రమణల తొలగింపులో పేద, ధనిక బేదాభిప్రాయం లేదని డిప్యూ టీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే కనుమూరు రఘురామ కృష్ణంరాజు వెల్లడించారు. పెదఅమిరంలో ఆయన విలేకరుల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల అనుమతి, కోర్టు ఉత్తర్వులు అనుసరించి ఆక్ర మణలు తొలగించి ప్రజలకు సురక్షిత అందించా లన్నదే లక్ష్యమన్నారు. ఇళ్ల తొలగింపు బాధితులకు ప్రత్యామ్నాయంగా ఇళ్ల స్థలాలు కేటాయించమన్నారు. మిగతా బాధితులకు దశల వారీగా ఇళ్ల స్థలాలు కేటాయింపు చేస్తామన్నారు. ఎమ్మెల్యే రఘురామకృష్ణ రాజు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయడం సరి కాదన్నారు. నాపై అసత్య ఆరోపణలు ముందుగా వారే మాట్లాడారు కాబట్టి ముందు మీరే క్షమాపణ చెప్తే నేను చెప్తానని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తం గా నాపై నిరసనలు వ్యక్తం చేశారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా నినాదాలు చేయాలని వ్యంగ్యంగామాట్లాడారు. ప్రజలకు సురక్షిత నీరు అందించడం, పారిశుధ్య మెరుగుదల, ప్రభుత్వ భూము ల్లో ఆక్రమణలు తొలగించడం పనులు చేపడుతున్నా మన్నారు. నియోజకవర్గంలో 65 గ్రామాల్లో మైక్రో ఫిల్టర్ వాటర్ ప్లాంట్ ల ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతిరోజు రెండు నుంచి మూడు వాటర్ ప్లాంట్ ల ప్రారంభోత్సవాలు జరుగుతున్నాయన్నారు. నియోజక వర్గంలో దాతల సహకారంతో 1000 కెమెరాలు ఏర్పాటు ,పెదఅమీరంలో ఓపెన్ థియేటర్ కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో జరుగు తున్న అభివృద్ధిగురించి ఒక మంచి మాట చెప్పి ఇది తప్పు అంటే సబాబు అన్నారు. ఇటీవల పాలకోడేరు గ్రామంలో కోర్టు ఆదేశాల మేరకు పంటకాలువలో ఉన్న 50 ఇళ్ళ ఆక్రమణలు తొలగించామన్నారు. ఒకసారి స్థలాలు ఇచ్చిన వారు కాకుండా మిగతా వారికి ఇనస్థలాలు కేటాయిస్తామన్నారు. 2.90 లక్షల గ్రాంటు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఆకివీడులో ఐ భీమవరం రోడ్డులో ఇళ్ళు తొలగించి యుద్ధ ప్రాతిపదికన తాళ్లకోడు ప్రాంతంలో12మందికి ఇచ్చామన్నారు. ఆకివీడులో మంచినీటి చెరువులో ఉన్న అక్రమంగా తొలగించమన్నారు. ఉండి మెయిన్ రోడ్డు లో ఉన్న ఆక్రమణ తొలగించామన్నారు. ఉండ్రాడలో గుండాటలు 22 గృహాలు తొలగించి వారికి వేరే చోట ఇళ్ల స్థలాలు ఇవ్వాం. బొండాడ గ్రామంలోని ఇవ్వాలని బాధితులు కోరుతున్నారు . ఆ గ్రామంలో ప్రభుత్వ స్థలాలను పరిశీలించి ప్రత్యామ్నాయంగా ఇళ్ల స్థలాలు అందజేస్తామన్నారు.

స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు

విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర - నరసాపురం : మండలంలోని చామకూరి పాలెం పరిధి కొండవీటి కొడవలో ప్రజలు పడుతున్న విద్యుత్ లోవోల్టేజీ సమస్యపై ఈ నెల 26న విశాలాంధ్రలో ప్రచు రిత మైన కష్టాలు తప్పడం లేదు. కనికరించండి కథనానికి అధికా రులు స్పందించారు. నరసా పురం విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పులి ఓం కారం, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సుధాకర్ ఆధ్వ ర్యంలో సిబ్బంది ఆ ప్రాంతంలో ట్రాన్స్ఫార్మర్ను మర్మతులు చేసి వినియోగంలోకి తీసుకు వచ్చారు. దీంతో లోవోల్టేజీ సమస్య పరిష్కారం అయ్యింది.

వేసవి విజ్ఞాన శిబిరాలు సద్వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - భీమడోలు : వేసవి విజ్ఞాన శిబిరాన్ని విద్యార్థు లంతా సద్వినియోగం చేసుకోవా లని గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ తుమ్మల వెంకట ఉమా మహేశ్వరావు అన్నారు. భీమ డోలు శాఖ గ్రంథాలయంలో ఈనెల 28వ తేదీ నుంచి జూన్ 6వ తేదీ వరకు జరిగే వేసవి విజ్ఞాన శిబిరంపై ఆదివారం బాలభారతలకు అవగాహన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమానికి గ్రంథపాలకుడు కె శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా గ్రం థాల అభివృద్ధి కమిటీ చైర్మన్ తుమ్మలమ్మో మహేశ్వరావు, ప్రతి రోజు ఉదయం గం.8 నుండి 11 వరకు తరగతులు జరుగుతాయని వివరించారు. గ్రంథపాలకుడు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ అభివృద్ధి కమిటి ఆధ్వర్యం జరిగే ఈ కార్యక్రమాలను బాలబాలికలు వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్య క్రమంలో గ్రంథాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు రూ.8 వేల ఆర్థికసాయం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని మానవతా శాఖ సంస్థ సభ్యులు పేర్కొ న్నారు. కొయ్యలగూడెం గ్రామానికి చెందిన కంచర్ల రాజేష్ కుమార్తె ఇటీవల కాలంలో అంతు చిక్కని జీబిఎస్ వ్యాధితో కాకినాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. వైద్య ఖర్చు నిమిత్తం చిన్నారికి 12 లక్షల వరకు అవుతుందని వైద్యులు తెలియజేయడంతో, పాప ఆరోగ్య పరిస్థితి, వైద్యానికి అవసరమయ్యే ఆర్థిక ఇబ్బందుల గురించి, వాట్సప్ గ్రూపులలో గ్రామానికి చెందిన కొంత మంది మానవతావాదులు షేర్ చేయగా, విషయం తెలుసుకున్న కొయ్యల గూడెం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ శాఖ అధ్యక్షులు మాటూరి సుధీర్ ఆధ్వర్యంలో చిన్నారి వైద్య ఖర్చులకోసం 8000 రూపాయలు ఆర్థిక సహా యాన్ని రాజేష్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వి .స్వామి, మోటమర్రి. ఉమామహేశ్వరావు, డేవిడ్, బొమ్మ .మోహనావు, తిగిరిపల్లి. చంటి, ముప్పనపల్లి. వెంకటేశ్వరరావు, మందపాటి. రామకృష్ణ, నిడదవోలు. రామారావు, పాల్గొన్నారు.

పరమేశ్వరరావు మృతి కళారంగానికి తీరనిలోటు

ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సీతారాంప్రసాద్

విశాలాంధ్ర - భీమ వరం: పట్టణానికి చెందిన ప్రముఖ మేకప్ ఆర్టిస్ట్ డి.పరమే శ్వరరావు అనారో గ్యంతో ఆదివారం వారి నివాసంలో మృతి చెం దారు. ఈ సందర్భం గా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సీతారాంప్రసాద్ ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి నివాళులు అర్పించి వారి మృతి కళారంగానికి తీరనిలోటన్నారు. పర మేశ్వరరావు ఇరవై ఏళ్ళకు పైగా భీమవరం పట్టణంలోనే కాకుండా జిల్లా రాష్ట్ర స్థాయిలో ఎన్నో కళా సంస్థలకు విద్యా సంస్థలకు మేకప్ ఆర్టిస్ట్గా సేవలందించి కళాకారులను తీర్చిదిద్ది ఎన్నో ఉత్తమ బహుమతులు అందుకున్నారని సీతా రాం ప్రసాద్ గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రెం డొందలకు పైగా నాటక సంస్థలకు వేలాది ప్రదర్శ నలకు తన మేకప్ ద్వారా కళాకారులను తీర్చిది ద్దడమే కాకుండా వారికి ఎన్నో ఉత్తమ బహుమ తులు అందుకునే విధంగా ఆయన మేకప్ చేశా రని సీతారాం ప్రసాద్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రూపొందించిన అనేక నాట కాలు నాటికలకు ఆయన వేసిన మేకప్ ద్వారా ఎన్నో బహుమతులు రావడానికి కారకుడు అయ్యా రని సీతారాం ప్రసాద్ నివాళులర్పించారు. పట్ట ణంలోని ఎన్నో కళా సంస్థలకు ఆయన పనిచేసార న్నారు. మావుళ్ళమ్మ సూర్యోదయ నాట్యమండలి వారి అల్లూరి సీతారామరాజు నాటకానికి కూడా మేకప్ అందించారు అన్నారు. పరమేశ్వరావు మృతికి పట్టణ కళాకారులు పులగం శివ నాగనర సింహారావు, పసుపులేటి సూర్యచంద్రరావు, వేల్పుల నాగేశ్వరరావు ,చాంద్ భాష ,కాటి వెంక టరత్నం, జవ్వాది దాశరథి శ్రీనివాస్, గొన్నాబత్తుల మల్లేశ్వరరావు, తిరుమాని కామేశ్వరరావు, తిరు మల కామేశ్వరరావు, మోక నరసింహస్వామి, కడలి నాగేశ్వరరావు, బొండాడ లక్ష్మి, ఎం.రమణ, ఆక్వా శ్రీనివాస్ పోశింసెట్టి మురళి తదితరులు సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యు లకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

ఉగ్రవాదాన్ని అరికట్టాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : కిరాతక దాడి మాన వత్వానికి వ్యతిరేకం అని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘాల దేవి పేర్కొన్నారు. పహల్గా ఉగ్ర దాడికి నిరసనగా మేఘాలదేవి ఇంటి వద్ద మహిళలతో కలిసి కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మేఘాలదేవి మాట్లాడుతూ ఈదాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారని, వారిలో ఆంధ్రప్రదేశ్కు చెందిన జే ఎస్ చంద్రమౌళి, సోమిశెట్టి మధుసూదన్ కూడా ఉన్నారని అన్నారు. ఈ దాడికి పాల్పడిన వారు ఎంతటి వారైనా సరే కఠినంగా శిక్షించాలని, మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

అగ్ని బాధిత కుటుంబానికి సాయం

విశాలాంధ్ర - వేలేరుపాడు : మండలంలోని మద్దిగట్ల గ్రామానికి చెందిన అగ్ని బాధిత కుటుం బానికి ఆదివారం పలువురు సహాయం అందించారు. కంగాల సత్తిబాబు అనే అతని పూరిల్లు శనివారం అగ్ని ప్రమాదంలో పూర్తిగా కాలి బూడిదయ్యింది. కట్టుబట్టలతో ఆ కుటుంబం రోడ్డున పడింది. విషయం తెలుసుకున్న మల్లారం గ్రామానికి చెందిన పలు కుటుంబాల వారు నిత్యవసర వస్తువులు, బియ్యం, ఇతర సామాగ్రి వారికి అందించారు. పేద కుటుంబానికి చెందిన వారికి పలువురు దాతలు ముందుకు వచ్చే సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కౌన్సిల్ సభ్యులు కరక ముత్యాలు, కంగాల నాగేశ్వరావు పాల్గొన్నారు

టీడీపీ గ్రామకమిటీ ఏకగ్రీవ ఎన్నిక

విశాలాంధ్ర - ఉంగుటూరు : ఉంగుటూరు మండలం కైకరం గ్రామ టిడిపి కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ చింతల వాసు ఆదివారం తెలిపారు.గ్రామ పార్టీ అధ్య క్షులుగా యెగ్గిన పెద్దబాబు, ఉపాధ్యక్షుడిగా రంధి రవి, కార్యదర్శిగా గున్న రాంబాబు, టిడిపి బీసీ సెల్ ప్రెసిడెంట్ గా గోరిపత్తి రాటయ్య, టిడిపి ఎస్ సి సెల్ ప్రెసిడెంట్ గా బిర విన్ను, సెక్రెటరీగా చొదే సురేష్, తెలుగు యువత అధ్యక్షుడిగా మాసాబత్తుల కృపరాజు, తెలుగు రైతు అధ్యక్షులుగా గుత్తికొండ మోహన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కమి టీని ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు గన్ని వీరాం జనేయులు పూలమాలలు వేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సలగాల గోపి, ఎంపీ టీసీ చెన్ను సత్యవేణి, సిరిబత్తుల కృష్ణమోహన్, ఘంట సాల తిరుపతిరావు, యెగ్గిన శ్యామల, బొడ్డు శాంతి కుమారి, టిడిపినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదాయం ఫుల్... సౌకర్యాలు నిల్

- కనీస సౌకర్యాలు కరువైన చెక్పోస్టు
- పట్టించుకోని ప్రభుత్వం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కు చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడంలో ప్రభుత్వ యం త్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుంది. ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గంలో ఉన్న పోలవరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతి ఏటా కోట్లాది రూపాయలు ఆదాయం వస్తుంది.ఏజెన్సీ ముఖద్వారం అయిన కొయ్యలగూడెం పట్టణంలో జంగారెడ్డిగూడెం రోడ్డు లో సుమారు 5 ఎకరాల విస్తీర్ణం కలిగిన మార్కెట్ యార్డ్ లొ గోడాములు రైతులు తమ పండించిన పంటను నిలువ చేసుకోవడానికి వసతులు ఉన్నా యి. 2014 నుండి 2019 వ సంవత్సరం వరకు అప్పుడు అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వంలో పోలవరం వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ పారేపల్లి రామారావు మార్కెట్ యార్డులో సిసి రహ దారులు నిర్మించి అభివృద్ధి చేశారు. .పోలవరం మార్కెట్ కమిటీ ద్వారా కొయ్యలగూడెం, జంగారెడ్డి గూడెం, జీలుగుమిల్లి, మండలాల్లో జాతీయ రహ దారిపై మార్కెట్ చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ప్రభు త్వానికి ఆదాయాన్ని సమకూర్చేవారు. గత వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పోలవరం మార్కెట్ కమిటీ పరిధిలో ఉన్న జంగారెడ్డిగూడెం మార్కెట్ యార్డ్ ను వేరుచేసి చింతలపూడి వ్యవ సాయ మార్కెట్ను ఏర్పాటు చేశారు. అప్పటినుండి పోలవరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ కార్యకలా పాలు కొయ్యలగూడెం నుండే జరుగుతున్నాయి. ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చే వ్యాసాయ మార్కెట్కు ప్రధాన రహదారి నాలుగు కూడలిలో ఎటువంటి చెక్పోస్ట్ లేలేకపోవడం గమనార్హం. కొయ్యలగూడెం పట్టణంలో పోలీస్ స్టేషన్ చుట్టూ చిరు వ్యాపారులతో పాటు మార్కెట్ యార్డ్ చెక్ పోస్ట్ కూడా ఉండేది. గత వైసిపి ప్రభుత్వం అది కారంలో ఉన్నప్పుడు జాతీయ రహదారి నిర్మాణం విస్తరణ చేపట్టడం కోసం పోలీస్ అధికారులు, రహ దారులు భవనాలు శాఖ వారు కలసి చిరు వ్యాపా రుల దుకాణాలతో పాటు ఉన్న వ్యవసాయ మార్కెట్ చెక్ పోస్టును కూడా తొలగించారు. అప్పటినుండి ప్రభుత్వాలు మారుతున్నాయి కాని, ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చే మార్కెట్ చెక్ పోస్ట్ ఏర్పా టు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుంది. వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో విధులు నిర్వహించడానికి ఇబ్బంది రాత్రి పగలు అని తేడా లేకుండా ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చు తున్నారు. నిలుచోవడానికి కూడా నిలువ నీడ లేక ఎండ,వాన,చలి, మూడు కాలాలతో ఇబ్బందులు ఎదుర్కొంటూ విధులను కొనసాగిస్తున్నారు. పగటి వేళల్లో గ్రామ శివారులో ఉన్న మార్కెట్ యార్డ్ వద్ద బడ్డీ ఏర్పాటు చేసి చెక్ పోస్ట్ సిబ్బంది విధులు కొనసాగించినప్పటికీ, విధులు కొనసాగించే ప్రాం తంలో పాములు ఎక్కువగా సంచరించడంతో భయ భ్రాంతులకు గురవుతున్నారు.రాత్రి వేళల్లో జాతీయ రహదారిపై నాలుగు రోడ్ల కూడలిలో వాహనాలలో రవాణా జరుగుతుందని, సెంటర్లో విధులు నిర్వ హిస్తున్నప్పటికీ,నిలువ నీడ కూడా లేకపోవడం విచి త్రం.ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చే వ్యవ సాయ మార్కెట్ చెక్ పోస్ట్ ప్రధాన సెంటర్లో సంబంధిత శాఖ అధికారులు చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

ప్రశాంతంగా 5వ తరగతి ప్రవేశ పరీక్ష

విశాలాంధ్ర - ఏలూరు : మహాత్మా జ్యోతి పూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబ డిన తరగతుల సం క్షేమ గురుకుల పాఠ శాలలో 5వ తరగతి ప్రవేశానికి 2025-26 విద్యా సంవత్సరానికి ఆదివారం నిర్వహించిన పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఆర్.వి.నాగరాణి తెలిపారు.ఏలూరు బాలికల గురుకుల పాఠశాలలో పరీక్షా కేంద్రాన్ని ఆమె సందర్శించి మాట్లా డుతూ ఏలూరు మహాత్మా జ్యోతిబా పూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలో 80 సీట్లకు 147 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 116 మంది పరీక్షకు హాజరయ్యారన్నారు. వీరి వెంట జిల్లా సమన్వయకర్త, ఏలూరు బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మి వున్నారు.

నూజివీడు వాసులకు మెరుగైన రవాణా సౌకర్యాలు
అందుబాటులోకి 19 కొత్త లగ్జరీ బస్సులు

విశాలాంధ్ర - నూజి వీడు టౌన్: ఒకప్పుడు నూజివీడు నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లాలంటే అక్కడి ప్రజలు వ్యయ ప్రయాసల కోర్చేవారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే నూజివీడు శాసనసభ్యులు, రాష్ట్ర గృహ నిర్మాణ , సమా చార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి నియో జకవర్గంలోని పలు సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి కేంద్రీక రించారు. ముఖ్యంగా ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యాలు కల్పించడంలో భాగంగా ఆర్టీసీ బస్సులలో ప్రజలు సౌకర్యవం తమైన ప్రయాణం సాగేందుకు పలు మార్గాల్లో బస్సు సర్వీసులు పెంచడమే కాక, ప్రయాణీకులకు 19 కొత్త బస్సులను అందు బాటులోనికి తీసుకువచ్చి, ప్రజలకు సుఖవంతమైన ప్రయాణాన్ని సులభతరం చేశారు. మంత్రి పార్థసారథి ప్రత్యేక చొరవ తీసుకుని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మంత్రితో మాట్లాడి విజయవాడ మీద గా తిరుమల తిరుపతి వరకు 2 కొత్త సూపర్ లగ్జరీ బస్ సర్వీస్ లు, ప్రాముఖ్య పుణ్యక్షేత్రమైన త్రిపురాంతకం వెళ్లేందుకు యర్ర గొండపాలెం వరకు సూపర్ లగ్జరీ బస్సు సర్వీస్,బెంగుళూరుకు 2 సూపర్ లగ్జరీ బస్ సర్వీసులు, విశాఖపట్నం సూపర్ లగ్జరీ బస్ సర్వీసు, హైదరాబాద్ 11 సూపర్ లగ్జరీ సర్వీసులు, విజయవాడ నాన్ స్టాప్ బస్సు సర్వీసులు ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసు కున్నారు. ఈ సందర్భంగా నూజివీడు ప్రాంత ప్రజలు, స్థానిక ప్రజా ప్రతినిధులు తమ హర్షాన్ని తెలియజేస్తున్నారు.

ఉగ్రవాదాన్ని అంత మొందించాలి

విశాలాంధ్ర - ఏలూరు : ఉగ్రవాదాన్ని అంత మొందించాలని అహ్మ దీయ్య ముస్లిం కమిటీ ఏలూరు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు షేక్ మనస్సూర్ అహ్మద్ మస్తాన్, రాష్ట్ర ప్రజా సంబంధాల ప్రతినిధి మహ మ్మద్ జావిద్ అహ్మద్ పాషా ఆదివారం ఒక ప్రకట నలో పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. మానవ హక్కులపైన, మతసామరస్యంపైన, మాన వ విలువల పైన గాఢమైన దాడిగా అభి వర్ణించారు. అహ్మదియ్య ముస్లిం కమ్యూనిటీ ఎప్పుడూ శాంతి,ప్రేమ, కోసం పనిచేస్తుంద న్నారు. ఉగ్రవాదా నికి ఇస్లాంకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఎవరైనా ఒక నిరపరాధిని హత్యచేస్తే,అది మొత్తం మానవ జాతిని హత్య చేసినట్లేనని ఇస్లాం బోధి స్తుందని తెలిపారు. మృతి చెందిన కుటుం బాలకు గాఢ సాను భూతిని తెలియ జేస్తూ, ధైర్యం, సహనం కోసం ప్రార్థించారు. గాయ పడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాం క్షించారు. భారతదేశం వివిధ మతాలు, జాతులు కలసి జీవించే అంద మైన దేశ మని, కొన్ని దుర్మార్గపు శక్తులు ఐక్యతను ధ్వంసం చేయాలని ప్రయత్నిస్తున్న ప్పటికీ, ప్రజలు మాన వతా విలువలను పరి రక్షిస్తూ ముందుకు సాగాలని విజ్ఞప్తి చేశారు.

కొరవడిన పర్యవేక్షణ

ప్రజాధనం వృధా...

విశాలాంధ్ర - ఏలూరు : నగర సుందరీకరణ పేరుతో కార్పొరేషన్ అధికారులు లక్షలాది రూపాయలు వృధా చేశారు. పచ్చదనం పేరుతో చేపట్టిన పనులపై పర్యవేక్షణ కొరవడింది.స్థానిక సర్ సి ఆర్ రెడ్డి డిగ్రీ కళాశాల ఎదురుగా ఉన్న జిల్లా జడ్జి బంగ్లా నుంచి కలెక్టర్ బంగ్లా,ఎస్.పి. బంగ్లా మీదుగా డిఐజి కార్యా లయం వరకు చేపట్టిన సుందరీకరణ పనులలో నిర్వ హణ లోపం స్పష్టంగా కనిపిస్తోంది.ఈ ప్రాంతంలో సుమారు కిలోమీటర్ పొడవు,20 అడుగుల వెడల్పుతో రూ.50 లక్షలతో కొద్ది కాలం క్రితం వాకింగ్ ట్రాక్, గ్రీన్ మ్యాట్ (పచ్చగడ్డి మ్యాట్),రకరకాల పువ్వుల మొక్కలు, నీడనిచ్చే మొక్కలను నాటి ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు.వీటిని తడపటం కోసం పైపులైన్లు, స్ప్రిం క్లర్లు, మోటర్లు, ఇంజ న్లను ఏర్పాటు చేశారు. కొద్ది రోజుల పాటు నిర్వ హణ బాగానే జరిగింది. తర్వాత ఏం జరిగిందో తెలియదు కానీ కొద్ది రోజుల నుంచి పార్క్ నిర్వహణ పనులను పట్టించుకో వడం మానేశారు. ఇక్కడ ఏర్పాటు చేసిన డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు కొన్ని మాయమైపోయాయి. పైప్ లైన్లు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. ఫెన్సింగ్ లో మొక్కలు నీళ్లు లేక ఎండిపో యాయి. ఇరిగేషన్ సిస్టం పనిచేయట్లేదు. లక్షల ఖర్చు చేసి ఏర్పాటు చేసిన గ్రీన్ కార్పెట్ ను గుర్తు తెలియని వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా అగ్నికి ఆహుతి చేశారని ఈ ప్రాంతంలో పనిచేస్తున్న వాచ్మెన్లు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకుని గ్రీనరీ నిర్వహణను సక్రమంగా చేయాలని సర్‌సిఆర్‌రెడ్డి కళాశాలకు వస్తున్న వాకర్లు, క్రీడాకారులు కోరుతున్నారు.

మత్స్యకారులకు అండగా సంక్షేమ కార్యక్రమాలు

విశాలాంధ్ర - దెందులూరు : మత్స్యకారులకు అండగా మరిన్ని సంక్షేమ కార్య క్రమాలు అమలు చేస్తామని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పేర్కొ న్నారు. దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం చింత మనేని ప్రభాకర్‌ని పలువురు నియోజకవర్గ కూటమి నాయకులు అధికారులు ప్రజలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించిన చింతమనేని ప్రభాకర్ సత్వ రమే వాటిని పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు ఆదేశాలు జారీ చేశారు. చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ "ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మత్స్య కారుల కోసం మత్స్య కారుల సేవలో పథకం ద్వారా వేట నిషేధ సమయంలో రూ. 20వేలు సాయం విడుదల చేశా రని తెలిపారు. కొల్లేరుతో పాటు రాష్ట్రంలోని మత్స్యకార గ్రామాలు టీడీపీకి అండగా నిలబడ్డాయని, సముద్రంలో వేట నిషేధ సమయంలో మత్స్యకారులు ఇబ్బందులు పడ కుండా ఆర్థిక సాయం చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించి మత్స్యకారుల సేవలో పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారన్నారు. ప్రజలందరికీ సంక్షేమం అందించడమే ప్రభుత్వ ధ్యేయం తెలిపారు.

అసత్య ప్రచారాలు మానుకోవాలి

విశాలాంధ్ర - కాళ్ళ : ఉండి నియోజవర్గంలో జరుగుచున్న అభివృద్ధిని వక్ర భాష్యం చెబుతున్న సిపిఎం పార్టీ నిజాలను తెలుసుకొని మాట్లాడాలని ఉండి, ఆకివీడు డిసి చైర్మన్స్ గోకరాజు శివ బాబు, తోట ఫణి బాబు అన్నారు. శివ బాబు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అభివృద్ధి చేయడంలో రఘురామ కృష్ణంరాజు రాజీపడే వ్యక్తి కాదని వారిపై అసత్య ప్రసారాలు మానుకోవాలని వారు అన్నారు. ఎవరికైనా అనుమానం ఉంటే తమతో వస్తే క్షేత్రస్థాయిలో సమస్యలను వివరించి చెప్తామని వారు తెలియ జేశారు. మొదటి ఎకరాకు ఎలాంటి నీరు అందుతుందో శివారు ఎకరా కూడా అదే నీరు అందిం చాలని మురికి కాలు వలను, పంట కాలవలను ప్రభుత్వ నిధు లు లేకపోయినా సొంత, దాతల సహకారంతో పనులు చేస్తూ రైతులకు ఇబ్బంది లేకుండా చేస్తున్నామని వారు తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధి చూసి మాట్లాడాలని వారే హితు వు పలికారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

కొల్లేరులో జీరాయితీ పట్టా భూమి (చేపల చెరువు)కి
అక్రమంగా గండికొట్టిన అధికారులు

- మునిగిన ఏడెకరాల వరిపంట
- రైతును పరామర్శించిన ఎమ్మెల్యే ధర్మరాజు
- అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ

విశాలాంధ్ర - నిడమర్రు : కొల్లేరులో జీరాయితీ పట్టా కలిగిన భూమి (చేపల చెరువు)ను అటవీ అధి కారులు అక్రమంగా గండికొట్టడంతో చెరువు సరిహ ద్దులలోని పంట కాలువ పొంగి నిడమర్రు మండలం పెద నింద్రకొలను, నిడమర్రు గ్రామాల సరిహద్దులలో వేంకన్న అనే రైతు మగతకు తీసుకున్న ఏడు ఎకరాల వరిచేను ముంపుకు గురయ్యి పంటనష్టం కలగడంతో ఈ నేపథ్యంలో విషయం తెలుసుకున్న ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు ఆదివారం స్థానిక నేతలు సంబంధిత అధికారులతో కలిసి ముంపునకు గురైన వరి చేను వద్దకు వెళ్ళి పరిశీలించి, అక్కడికక్కడే రాష్ట్ర అధికారులకు ఎమ్మెల్యే ఫోన్ చేసి పరిస్థితిని వివరించారు. అనంతరం నీట మునిగి పంట నష్టపోవటంతో బోరున విలపిస్తున్న రైతును ఎమ్మెల్యే పరామర్శించి, ప్రభుత్వం తరుపున ఆదుకుంటామని భరోసా కల్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చేతికి అందిన పంట నాశనం అవ్వటం బాధాకరమైన విషయమని, రెవిన్యూ శాఖ అధికారులు రెండు రోజులలో భూమిని సర్వే చేసి దాని ప్రకారం నిర్ధారించి ప్రక్రియ ప్రకారంగా ముందుకు కొనసాగేలోపు రెవెన్యూ అధికారుల నోటీసులో లేకుండా, ఎవరికీ ఎటువంటి సమాచారం ఇవ్వకుండా అటవీ శాఖ అధికారులు ఏకపక్ష ధోరణితో జీరాయితీ భూ చెరువుకు అక్రమంగా గండికొట్టి, రైతులకు పంట నష్టం కలిగించారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పుత్తూరి వెంకటరాజు (వాసు రాజు), ఏఎంసి చైర్మెన్,కూటమి పార్టీల మండల, గ్రామా అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణా శిబిరం ప్రారంభం

విశాలాంధ్ర - కడియం : కడియం శాఖాగ్రంథాలయంలో ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, విద్యార్థులకు ఏప్రిల్ 28, 2025 సోమవారం నుంచి వేసవి శిక్షణా తరగతులు ప్రారంభించనున్నట్లు గ్రంథాలయ అధికారిణి శెట్టిపల్లి శ్రీదేవి నిర్మల తెలిపారు. ఈ శిక్షణ తరగతులు జూన్ 6 వరకు జరుగుతాయన్నారు. ఈ తరగతులలో విద్యార్థులకు కథలు, కథనాలు, సృజనత్మక కృత్యాలు తో పాటు వివిధ అంశాలలో ఉపాధ్యాయులతో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పరిసర ప్రాంతాలలో ఉన్న విద్యార్థులు ఈ శిక్షణా తరగతులకు హాజరవడం ద్వారా వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా విద్యార్థులకు స్వచ్ఛందంగా శిక్షణ ఇచ్చుటకు ఉపాధ్యాయులు, చదువుకున్న వారు ముందుకురావాలని, ఈ కార్యక్రమం విజయ వంతం చెయ్యాలని విజ్ఞప్తి చేశారు.

ఉచిత విద్యా పథకానికి టాలెంట్ టెస్టు

విశాలాంధ్ర - అనపర్తి : స్థానిక జిబిఆర్ విద్యా సంస్థల్లో ఐఎంఎ - జిబిఆర్ ఉచిత విద్యా పథకానికి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రాలను ఐఎంఎ డాక్టర్లు తాడి రామ గుర్రెడ్డి, జి ఎస్ ఎన్ రెడ్డి,తేతలి వెంకట రామిరెడ్డి ఆవిష్కరించారు. ఒకటవ తరగతి నుంచి 10 వ తరగతి వరకు 1180 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేయించుకోగా 1029 మంది విద్యార్థులు హాజరైనట్లు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ తాడి రామ గుర్రెడ్డి తెలిపారు. నిష్పాతులైన ఐఎంఎ కమిటీ ద్వారా అత్యంత పారదర్శకంగా నిర్వహించబడిందని డాక్టర్ రామ గుర్రెడ్డి చెప్పారు. నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ తరగతులకు రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారికి ఐఎంఎ డాక్టర్ల చేతులమీదుగా డ్రా తీసి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఐఎంఎ పరీక్ష ద్వారా ప్రతి తరగతికి మొదటి ఐదు స్థానాలు సాధించిన విద్యార్థులను ఎంపిక చేసి 2025-26 విద్యా సంవత్సరం ఉచిత, నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని జిబిఆర్ విద్యా సంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి (కొండబాబు) తెలిపారు.

హైటెక్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ట్రైనింగ్ అండ్ టెస్టింగ్ సెంటర్‌లో సమావేశంలో ఎమ్మెల్యే సత్యానందరావు

విశాలాంధ్ర - రావులపాలెం : రావులపాలెం మండలం గోపాలపురం గ్రామంలో ఉన్న హైటెక్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ట్రైనింగ్ సెంటర్‌లో జరిగిన సమావేశానికి మంత్రి వాసంశెట్టి సుభాష్‌తో కలిసి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, బండారు సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - కడియం : కడియం మండలం, బుర్రిలంక గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి నిరాశ్రయులైన పి.కొండారత్నం, ఎం.త్రివేణి కుటుంబాలను రాజ మహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి స్థానిక నాయకులతో కలిసి ఆదివారం పరామర్శించారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆ సందర్భంగా స్థానిక కూటమి నాయకులు సమకూర్చిన రూ. 30,000లు తన సొంత నిధులు రూ.10,000లు, మొత్తంగా రూ. 40,000లు బాధిత కుటుంబాలకు అందజేశారు. అలాగే నిరాశ్రయులైన కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని, ఇల్లు నిర్మించుకునేందుకు హౌసింగ్‌లోన్ మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్, గ్రామ సర్పంచ్ పాఠంశెట్టి రాంజీ, రాజమహేంద్రవరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బోడపాటి గోపి, గట్టి సుబ్బారావు, పంతం గణపతి, గెద్దం శివ, వారా రాము, మార్గాని ఏడుకొండలు, సత్తి వెంకటగిరి, కోమలి రామకృష్ణ, నూనె వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

4న నీట్ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లు చేయాలి

విశాలాంధ్ర - కాకినాడ : మెడికల్ కాలేజీలలో ప్రవేశానికి మే 4న నీట్ పరీక్ష నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకట్రావు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో మే 4న నిర్వహించనున్న నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్ (నీట్) నిర్వహణకు చేపట్టవలసిన ఏర్పాట్లపై జిల్లా రెవెన్యూ అధికారి వెంకట్రావు సంబంధిత అధికారులను చేపట్టవలసిన అంశాలపై ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులలో డిఆర్‌ఓ వెంకటరావు మే 4 మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు నీట్ పరీక్ష జిల్లా కేంద్రం కాకినాడలో 10 పరీక్ష కేంద్రాలలో ఓఎంఆర్ విధానంలో జరుగుతుందన్నారు. ఈ పరీక్షకు జిల్లాలో 2880 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. ఎంపిక చేసిన 10 సెంటర్లలో పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని ఆయన కోరారు. అన్ని కేంద్రాలకు కాంపౌండ్ వాల్ తప్పని సరిగా ఉండాలని, కేంద్రాలన్నిటిలో సిసి కెమేరాలతో నిశిత పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని సూచించారు. వేసవి ఉష్ణోగ్రతల దృష్ట్యా పరీక్ష కేంద్రాలన్నిటిలో తాగునీరు అందుబాటులో ఉంచాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆయన ఆదేశించారు. పరీక్ష జరిగే సమయంలో విద్యుత్ సరఫరా అంతరాయాలు లేకుండా చూడాలని ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను కోరారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 ఆఫ్‌బిఎన్ఎస్ఎస్ (144 అండర్ సెక్షన్ సిఆర్‌పిసి) అమలు చేయాలని కాకినాడ రెవెన్యూ డివిజనల్ అధికారిని ఆదేశించారు. పరీక్షలు జరిగే రోజున పరీక్ష కేంద్రాలకు స్పెషల్ బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణకు రిగ్యులర్ ఉద్యోగులను మాత్రమే ఇన్విజిలేటర్లుగా నియమించాలని, సైన్స్ బోధనా నేపథ్యం కలిగిన వారేవరినీ నియమించకూడదని తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్లు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో నీట్ పరీక్షను సజావుగా నిర్వహించాలని డిఆర్‌ఓ ఆ ఉత్తరంలో కోరారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం

విశాలాంధ్ర - ఏలేశ్వరం : రసాయన ఎరువులు వినియోగించకుండా ప్రకృతి సీజన్ ద్వారా పండించిన ఆహారం తీసుకోవడం వల్ల రైతులకు సామాన్య ప్రజలకు ఆరోగ్య భద్రత లభిస్తుందని ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి అన్నారు. ఈ మేరకు మండలంలోని పేరవరం గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు వినియోగించడం ద్వారా భూమిలో సారవంతం పెరిగి నాణ్యమైన దిగుబడి పొందవచ్చని అన్నారు. రైతులకు ఖర్చు తగ్గి ఆదాయం పొందేందుకు ప్రకృతి వ్యవసాయం దోహదం చేస్తుందని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ చేపట్టారు. ప్రకృతి వ్యవసాయ రైతులు కర్రి వీరాస్వామి, దనేకుల భద్రం, దేగల రాంబాబు, నిమ్మగడ్డ సత్యనారాయణ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బేరి వరలక్ష్మి, ఎంపీటీసీ కొప్పుల బాబ్జి, జగటాపు సూరిబాబు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మే డే వారోత్సవాలు నిర్వహించాలి : కర్నాకుల

విశాలాంధ్ర - జగ్గంపేట : 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చే కేంద్ర ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా 139వ మే డే వారోత్సవాలను జరుపుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు పిలుపునిచ్చారు. మండలంలోని రామవరం శివారు రంగవల్లి నగర్ వద్ద ఆదివారం 139వ మేడే కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కర్నాకుల మాట్లాడుతూ కార్మికులు సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను రద్దుచేస్తూ, పని గంటలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మార్చే లేబర్ కోడ్‌లను ముందుకు తెచ్చిందని మండిపడ్డారు. నేడు దేశంలో అసంఘటితరంగ కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా వారికి కనీసం పని భద్రత కల్పించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బిరమేష్, దాన్ శ్రీను, దేవి, తిరుపతమ్మ, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - అనపర్తి/పెదపూడి : పెదపూడి శ్రీ బల్లాలమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆదివారం ఇంకా మండలంలోని రామేశ్వరంలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ఏపీ త్రయంలో శ్రీ పల్లాలమ్మ అమ్మవారు, పెద్దాడలో వనుములమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి దర్శించుకుని అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్తి దేవదాన రెడ్డి, కర్రి చిన్నారెడ్డి, రావాడ నాగు, ఎన్‌డిఏ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

కోలాటం చిన్నారులకు జనసేన నేత సహాయం

విశాలాంధ్ర - జగ్గంపేట : కోలాటం నేర్చుకునే చిన్నారులకు స్థానిక జనసేన నేత కురుమళ్ళ నాగేశ్వర రావు రూ.5 వేలు సహాయం చేశారు. ఆర్థిక స్థోమత లేని జగ్గంపేటలోని కొందరు చిన్నారులు కోలాటం నేర్చు కుంటూ నాగేశ్వరరావును కలిశారు. కోలాటం నేర్చుకు నేందుకు సహాయాన్ని అందించాలని వారు కోరడంతో ఆయన స్పందించి రూ. 5వేలు నగదును శనివారం రాత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పాల్గొన్నారు.

సాయిరామ్ కుటుంబసభ్యులను శ్రీనివాస్ పరామర్శ

విశాలాంధ్ర - రావులపాలెం : రావులపాలెం మండలం గోపాలపురం పంచాయతీ గ్రేడ్ 1 కార్యదర్శి నిమ్మకాయల సాయిరామ్ మృతి పట్ల కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ సంతాపం తెలియజేస్తూ.. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. పంచాయతీ ఉద్యోగులు సమస్యలు పరిష్కరిం చడంలో సాయిరాం విశేష కృషి చేసే వారిని ఆయన లేని లోటు తీరని బండారు శ్రీనివాస్ అన్నారు. సాయిరాం ఆత్మకు శాంతి చేకూరాల న్నారు. అనంతరం పితృయోగంతో బాధపడుతున్న చెముడు లంక శ్రీ నేతాజీ స్కూల్ అధినేత తుమ్మా శ్రీనివాస్‌ను పరామర్శించారు. బండారు శ్రీనివాస్ వెంట జనసేన పార్టీ నాయకులు సలాది జయప్రకాష్ నారాయణ సిరిగినేడి పట్టాభి చల్లా వెంకటేశ్వరరావు, చల్లా బాబి, బైరిశెట్టి రాంబాబు ఎలుగుబంట్ల కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి వెండి ఆభరణాల సమర్పణ

విశాలాంధ్ర - ఆలమూరు : చింతలూరు నూకాంబికా అమ్మవారికి భక్తుల సహకారంతో సేకరించిన 4.25 కేజీల వెండితో రూపొందించిన రూ.4.50 లక్షల విలువైన ఆభరణాలను ఆదివారం గ్రామానికి చెందిన మహిళా భక్తులు సమర్పించారు. మండపేటకు చెందిన ప్రముఖ శిల్పి వాసా శ్రీనివాస్ ఈ ఆభరణాలు రూపొందించారు. ఆదివారం చైత్ర అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని నూతనంగా రూపొందించిన అమ్మవారి కుడి చేతి కవచం, పిడికిలి ఆభరణాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి అలంకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో ఉండవల్లి వీర్రాజు చౌదరి, అల్లంరాజు రామకృష్ణమూర్తి, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ గన్ని వెంకట్రావు, వైట్ల శేషుబాబు, ఏ శివన్నారాయణ, దాసరి సుబ్బారావు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

విశాలాంధ్ర - ఆలమూరు : చింతలూరు శ్రీ నూకాంబికా అమ్మవారి దేవస్థానంలో అభివృద్ధి పనుల నిమిత్తం ఆదివారం మురమళ్ళకు చెందిన నలమాటి త్రినాథరావు, శ్రీలత దంపతులు రూ.50,116లు విరాళంగా అందించారు. విరాళం అందించిన దాతలను ఈవో ఉండవల్లి వీర్రాజు చౌదరి సత్కరించారు. దేవస్థానంలో జరుగుతున్న రాజగోపురాలు, తదితర నిర్మాణాల నిమిత్తం భక్తులు విరివిగా విరాళాలు అందించాలని ఈవో ఉండవల్లి వీర్రాజు చౌదరి ఈ సందర్భంగా కోరారు.

నేటి నుంచి వేసవి శిక్షణా శిబిరాలు

విశాలాంధ్ర - ఏలేశ్వరం : జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 28 నుంచి జూన్ 6వ తేదీ వరకు స్థానిక శాఖా గ్రంథాలయంలో నిర్వహించే వేసవి విజ్ఞాన తరగతులను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ పాలకుడు కవికొండల సత్యనారాయణ కోరారు. పాఠశాలల విద్యార్థులకు ఈ వేసవి శిక్షణా శిబిరంలో కథలు వినడం, కథలు చెప్పడం, కథలు చదవడం, పుస్తకాలు చదవడం, దేశభక్తి పాటలు పాడడం, స్పోకెన్ ఇంగ్లీష్ తదితర అంశాలపై శిక్షణ యిస్తారన్నారు.

ప్రకటన

కీ॥శే॥ శ్రీమతి జవ్వాది బ్రమరాంబ
భర్త వెంకటరత్నం (లేటు)

డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అల్లవరం మండలం, బెండమూర్లంక గ్రామ కాపురస్తులు జవ్వాది ప్రసాద్‌రావు, తండ్రి వెంకటరత్నం గారు వ్రాయించి ఇచ్చిన ప్రకటన.

మా అమ్మగారు జవ్వాది బ్రమరాంబ, బెండమూర్లంక గ్రామంలో మా ఇంటి వద్ద **23-12-2003** సంవత్సరంలో మరణించారు. వీరి మరణం గ్రామ పంచాయతీ రికార్డులో నమోదు కాలేదు. ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల 10 రోజుల్లో తెలియజేయగలరు.

జవ్వాది ప్రసాద్‌రావు, తండ్రి వెంకటరత్నం
4-94, బెండమూర్లంక, అల్లవరం మండలం
సెల్ : 9963945254

చెత్త నుంచి సంపద సృష్టి ఎప్పుడో?

విశాలాంధ్ర - సీతానగరం: చెత్త నుండి సంపద సృష్టి ఎప్పటికీ సాధ్యపడునో తెలియని పరిస్థితి. మండల వ్యాప్తంగా 21 గ్రామ పంచాయితీ పరిధిలో 23 గ్రామాలు ఉన్నాయి. వీటిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామ పంచాయతీలకు ఆదాయ వనరులు కల్పనతో పాటు పారిశుధ్యం నిర్వహించే విధంగా ఈ సంపద సృష్టి కేంద్రాలను సుమారు రూ.20 లక్షలతో 16 పంచాయతీలలో ఈ కేంద్రాలను నిర్మాణం చేశారు. అయితే ఈ కేంద్రాలకు గ్రామాల్లో సేకరించిన చెత్తను సేకరించి వాటిని తడి, పొడి చెత్త వేరు చేసి చెత్త సంపద కేంద్రాల ద్వారా ఎరువును తయారు చేసే ముఖ్య భూమిక పోషించే పారిశుధ్య కార్మికులు జీతాలు ఇచ్చే ఆదాయ వనరులు గ్రామ పంచాయితీలకు లేకపోవడంతో వీటి నిర్వహణ అగమ్య గోచరంగా వుందని పలువరు ఆరోపణలు చేస్తున్నారు. ఒక్క సారి ఈ కేంద్రాలను అన్ని గ్రామాలలో అందుబాటులోకి తీసుకొని వస్తె రైతులకు కేజీ 10 నుండి 20 రూపాయలకు విక్రయించి గ్రామ పంచాయతీలు ఆదాయ వనరులు పెంచుకొనే అవకాశం లేకపోలేదు. దానితోపాటు గ్రామ పంచాయతీలలో చెత్త రహిత గ్రామాలుగా మారుతాయి. ప్రస్తుతం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న కేంద్రాలను చాలా వరకూ శుభ్రం చేసి సిద్ధం చేశారు. ఏది ఏమైనా చెత్త సంపద కేంద్రాలు అందుబాటులోకి వచ్చే విధంగా నాయకులు అధికారులు తగిన చర్యలు చేపట్టి లక్షల రూపాయల ప్రజా ధనంతో నిర్మించిన కేంద్రాలను సంపద సృష్టించడానికి వినియోగించాలని ప్రజలు కోరుతున్నారు.

సరస్వతీ ధామ్ - పుష్కర యాత్రను సద్వినియోగం చేసుకోండి : షబానా

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : మే 15న ప్రారంభం కానున్న సరస్వతి నది పుష్కరాలకు తమ సంస్థ ప్రత్యేక లగ్జరీ బస్సులను ఏర్పాటు చేసిందని ఈ సువర్ణ అవకాశాన్ని యాత్రికులు,భక్తులు సద్వినియోగం చేసుకోవాలని రాజమహేంద్రవరం ఏపీఎస్ ఆర్టీసీ డిపో మేనేజర్ షేక్ షబానా అన్నారు. జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరంలోని ఆర్టీసీ డిపో అధికారులు ఇందుకు సంబంధించి పత్రిక ప్రకటన ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ షేక్ షబ్నం మాట్లాడుతూ గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదులు సంగమమే దక్షిణ త్రివేణీ సంగమం అని, తెలంగాణ మరియు మహారాష్ట్ర సరిహద్దులో ఉన్న మహా పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలోని శ్రీ మహాకాళేశ్వర ఆలయం వద్ద సరస్వతి పుష్కర స్నానం ఆచరించడం తో పాటు తెలంగాణ రాష్ట్రంలోనీ ఎనిమిది క్షేత్రాలు దర్శించుకునే సౌకర్యం కల్పించినట్లు చెప్పారు.మే 15 నుంచి 26 వరకు జరగనున్న సరస్వతి పుష్కరాలకు రాజమహేంద్రవరం ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు వెల్లడించారు. మే 14 సాయంత్రం 4గంటలు రాజమండ్రి డిపో నుండి యాత్ర ప్రారంభమై, తెలంగాణ రాష్ట్రంలోనీ యదగిరిగుట్ట లోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం దర్శనం, బాసర లోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయం దర్శనం,ధర్మపురి లోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం దర్శనం,కాళేశ్వరంలోని శ్రీ మహాకాళేశ్వరుడు ఆలయ దర్శనం మరియు సరస్వతి పుష్కర స్తానం, కొండగట్టులోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయ దర్శనం, వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ దర్శనం,వరంగల్ లోని శ్రీ భద్రకాళీ మాత ఆలయం దర్శనం, రామప్పలోని శ్రీ రామప్ప దేవాలయ దర్శనం యాత్ర జరుగుతుందన్నారు.పై ఎనిమిది దేవాలయాలు అన్ని నాలుగు రోజుల పాటు సందర్శనం కోసం ఒక్కరికీ టికెట్ ధర కేవలం రు: 3900 నిరయించినట్లు చెప్పారు. ఆయా క్షేత్రాల దర్శనాలు టిక్కెట్లు,వసతి గదులు ఛార్జీలు, ఉదయం టిఫిన్, మధ్యాహ్నం,రాత్రి భోజన ఖర్చులు యాత్రికులే భరించాలని స్పష్టం చేశారు.ఈ సువర్ణ అవకాశాన్ని యాత్రికులు సద్వినియోగం చేసుకుంటూ ఏపీఎస్ ఆర్టీసీ అభివృద్ధికి మరింత సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.పూర్తి సమాచారం కోసం 9502300189, 9966666544,9866045588 ఈ నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

విశాలాంధ్ర - ఏలేశ్వరం : స్థానిక బాలాజీ చౌక్ సెంటర్లో పెహల్గాంలో జరిగిన దుర్ఘటన నిరసిస్తూ ఆదివారం రాత్రి చిరువర్తకులు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అలమండ నాగేంద్ర, బంక రాజు మాట్లాడుతూ అమాయక పర్యాటకులను అమానుషంగా కాల్చి చంపిన ముష్కరులను తుద ముట్టించే వరకు సైన్యం వెనకడుగు వేయొద్దని కోరారు. అనంతరం మండలంలోని లింగంపర్తి గ్రామంలో డొక్కా సీతమ్మ ఆధ్వర్యంలో యువత కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు.

మే డే జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-దేవరపల్లి: 139వ మే డే జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి ఎస్ భగత్ పిలుపునిచ్చారు దేవరపల్లిలోని ఉండవల్లి కృష్ణారావు నివాసంలో సిఐటియు ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సందర్భంగా భగత్ మాట్లాడుతూ దేవరపల్లి మండలంలో ప్రతి గ్రామంలోనూ సిఐటియు జెండాను మేడే సందర్భంగా ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు కార్మిక, కర్షిక ఐక్యత చాటే విధంగా మేడే సభలు సదస్సులు జరపాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా కార్మిక చట్టాలు మారుస్తున్నారని విమర్శించారు. కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్లుగా చేయటం దుర్మార్గమన్నారు. ఈ సమావేశంలో సిఐటియు మండల ఉపాధ్యక్షులు అయినపర్తి శ్రీనివాసరావు, మధ్యాహ్న భోజన పథకం యూనియన్ నాయకురాలు దుగ్గిన మాణిక్యం, కే రత్నాజీ, ఉండవల్లి ప్రభావతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మే 20న జరగబోయే సార్వత్రిక సమ్మె బుక్ లేట్లను విడుదల చేశారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - ఆలమూరు : మండలంలోని చొప్పెల్ల గ్రామంలో కమ్యునిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆలమూరు మండల పీఎంపీ కన్వీనర్ ఏడిద లక్ష్మణాచార్యులు (బాబురావు) సారధ్యంలో రాజమండ్రి సుభద్ర హాస్పిటల్ సౌజన్యంతో శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ సమీప ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ దంగేటి చంద్రకళబాపనయ్య ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ ఆకుల దుర్గా ప్రసాద్, డాక్టర్ పద్మినిలు హాజరై వైద్య సేవలందించగా సుమారు 300 మంది రోగులు ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఎముకల, ఈసీజీ, అనేక రకాల రక్త పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు గ్రామ ఆర్యవైశ్య సంఘం వారు చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోనసీమ జిల్లా అధ్యక్షులు కోన సత్యనారాయణ, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర మీడియా కన్వీనర్ బళ్ళా శ్రీనివాస రావు, టీడీపీ మండల అధ్యక్షులు, డిసిచైర్మన్ మెర్ల గోపాలస్వామి, జనసేన పార్టీ మండల అధ్యక్షులు సూరపురెడ్డి సత్య, టిడిపి గ్రామ కమిటీ ప్రెసిడెంట్ బళ్ళ హరికృష్ణ, ఆకుల రాంబాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఏడిద లక్ష్మీనరసింహాచార్యులు(బుజ్జిరావు), ఆకుల ప్రవీణ, పీఎంపీలు శివ ప్రసాద్, డి రాజు, తోట వెంకటేశ్వరరావు, కోశెట్టి సత్యనారాయణ, హాస్పిటల్ మార్కటింగ్ మేనేజర్ కె సత్యం, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : చదువులమ్మ చెట్టు నీడలో చెట్టాపట్టాలేసుకుని కలసి తిరిగిన ఆ స్నేహితులు ఆదివారం ఉల్లాసంగా, ఉత్సహంగా గడిపారు. స్నేహితులంతా ఒకటై స్నేహబంధాన్ని మరింతగా బలపర్చుకొన్నారు. మండలంలోని ధర్మవరం హైస్కూల్ ఆవరణలో శ్రీ అద్దేపల్లి అచ్యుతరామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-2003 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులంతా 22 ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో అలనాటి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకొని హైస్కూల్ ఆవరణలో ఆటపాటలతో ఉల్లాసంగా, ఉత్సహంగా గడిపారు. వివిధ వృత్తుల్లో, ఉద్యోగ, వ్యాపారాల్లో స్థిరపడి వివిధ ప్రాంతాల్లో ఉన్న వారంతా ప్రస్తుత బిజీ షెడ్యూల్లో కూడా స్నేహ బంధమే ముఖ్యమంటూ ఒకచోట కలిసి ఉదయం నుంచి సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. పూర్వ విద్యార్థులంతా తమ వయసుని సైతం పక్కనపెట్టి వినోద కార్యక్రమాలు పాల్గొని గీతాలాపన చేస్తూ పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ ఉత్సాహంగా గడిపారు. ముందుగా పరిచయం కార్యక్రమం నిర్వహించారు. అలాగే గ్రూప్ ఫోటో దిగి తమ జ్ఞాపకాలను పదిలం చేసుకున్నారు. మరొకసారి కలుద్దాం అంటూ ఒకరిని ఒకరు ఆత్మీయ వీడ్కోలు చెప్పుకున్నారు. ఈ ఆత్మీయ కలయిక కు కృషి చేసిన స్నేహితులును తోటి విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు ప్రస్తుతం గొల్లప్రోలు ఎంఈఓ శివప్రసాద్, గొల్లప్రోలు చిన్నారావు, కిర్లంపూడి అప్పటి ఉపాధ్యాయులు పర్వత వెంకట్రావు, వాణి, సుబ్బారావు, రంగనాయకులు, నాగవేణి, పిఈటి ఉపాధ్యాయులు శ్రీను లను ఘనంగా సన్మానించారు.

ప్రతిష్టాత్మక వేసవి ఇంటర్న్‌షిప్‌కు సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర - కాకినాడ : ప్రతిష్టాత్మక వేసవి ఇంటర్న్‌షిప్‌కు సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ విద్యార్థి ఎంపిక విశాఖపట్నం, భారతదేశం-ఆంధ్రప్రదేశ్‌లోని సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీలోని వృక్షశాస్త్ర విభాగం నుండి ప్రతిభావంతుడైన విద్యార్థి కె శివ మణికంఠ, ప్రతిష్టాత్మక ఢిల్లీ విశ్వవిద్యాలయంలో వేసవి ఇంటర్న్‌షిప్‌కు ఎంపికయ్యారు. మే నుండి జూలై వరకు జరగనున్న ఈ ఇంటర్న్‌షిప్, జన్యుశాస్త్ర విభాగం నుండి ప్రఖ్యాత ప్రొఫెసర్ జాగ్రీత్ కౌర్ మార్గదర్శకత్వంలో మణికంఠకు అమూల్యమైన పరిశోధన అనుభవాన్ని అందిస్తుంది. ఈ ప్రతిష్టాత్మక అవకాశం మణికంఠ విద్యా నైపుణ్యం మరియు వృక్షశాస్త్ర రంగానికి అంకితభావానికి నిదర్శనం. తన ఇంటర్న్‌షిప్ సమయంలో, అత్యాధునిక పరిశోధనలో పాల్గొనడానికి, తన నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి, జన్యుశాస్త్రంలో ప్రముఖ నిపుణులతో నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకోవడానికి అతనికి అవకాశం ఉంటుంది. ఢిల్లీ విశ్వవిద్యాలయం భారతదేశంలోని అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలలో ఒకటి, విద్యాపరమైన కఠినత్వం మరియు వినూత్న పరిశోధనలకు ప్రసిద్ధి చెందింది. మణికంఠ ఎంపిక జాతీయ వేదికపై సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నుండి విద్యార్థుల సామర్థ్యాన్ని మరియు వాగ్దానాన్ని నొక్కి చెబుతుంది. మణికంఠ సాధించిన విజయం అతని విశ్వవిద్యాలయానికి గర్వకారణం, మరియు అతని సహచరులు అతను పంచుకునే జ్ఞానం మరియు అంతర్దృష్టులను ఆశిస్తూ అతని తిరిగి రావాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

అమ్మవారిని దర్శించుకున్న ముదునూరి మురళిరాజు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : మండలంలోని మండలం రాచపల్లి గ్రామంలో గుబ్బాలమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ నేత, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత ముదునూరి మురళి రాజు ముందుగా ఆలయ కమిటీ వారు మురళి రాజుకు స్వాగతం పలకగా అనంతరం గుబ్బాలమ్మ అమ్మవారిని ఆలయ కమిటీ సభ్యులతో దర్శించుకున్నారు. అనంతరం జాతర నిమిత్తం కమిటీ సభ్యులకు రూ.5000 విరాళాం అందజేసారు. గ్రంధ అమావాస్య సందర్భంగా గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు చేయడం చాలా సంతోషదాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పెద్దిరెడ్డి నాని, నారిరెడ్డి వీరబాబు, సారిపల్లి గోవింద్, కోలా తాతబాబు, బొల్లు నాగేశ్వరరావు, జువ్వల దొరబాబు, పోకనాటి వెంకటేశ్వరరావు, గుమ్మిడి రామకృష్ణ, కోలా సూరిబాబు పాల్గొన్నారు.

వాహనదారులకు అవగాహన

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఐపిఎస్, ఆదేశాల మేరకు కాకినాడ ఎస్‌డీపీవో , ఎస్పీ దేవరాజ్ మనీష్ పాటిల్ పర్యవేక్షణలో, కాకినాడ ట్రాఫిక్-1 సీఐ రమేష్,ట్రాఫిక్ సిబ్బందితో కాకినాడ మసీదు సెంటర్‌లో మోటార్ సైకిల్స్ నడుపు వాహనదారులకు అండ్ పాద చారులకు ట్రాఫిక్ రూల్స్ అండ్ రెగ్యులేషన్ పైన, కొత్త ట్రాఫిక్ జరిమానాలపైన, సైబర్ నేరాలపైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మోటార్ సైకిల్స్ నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, మీపైన ఆధారపడిన మీ కుటుంభం సభ్యులు, మీరు క్షేమమ్‌గా ఉండటం కోసం హెల్మెట్ దరించాలని, హెల్మెట్ ధరించకపోవుట వలన జరుగుతున్న ప్రమాదాలు గురించి, ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ చేయరాదని. వాహనములను అతి వేగముగా నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వలన కలుగు ప్రమాదాలు గురించి వారికి వివరించడం జరిగినది. ద్విచక్ర వాహనాలపై వెళ్లే టప్పుడు ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పని సరిగా ధరించాలన్నారు. సైబర్ నేరలలో ఆన్లైన్ మోసాలు, ఫేక్ లోన్స్ మోసాలు, ఆన్లైన్ జాబ్స్/వర్క్స్, డిజిటల్ అరెస్టు, 112/100, 1930, 1972 కాల్స్ యొక్క ఉపయోగాలపై అవగాహన కల్పించారు.

పొలం వివాదంలో వ్యక్తి పై దాడి

విశాలాంధ్ర - పెద్దాపురం : పాత పెద్దాపురంలో సర్వే నంబర్ 234/2 గల 2.54 ఎకరాల భూమిని కట్టమూరుకు చెందిన బిక్కిన విశ్వేశ్వరరావు వద్ద 2010 సంవత్సరంలో పెద్దాపురంకు చెందిన టీడీపీ కార్యకర్తల తొగు జార్జ్ చక్రవర్తి కొనుగోలు చేసి వరి సాగు చేస్తున్నాడు. అయితే ఆ భూమి తమదని ఓ మహిళతో పెద్దాపురంకు చెందిన కొందరు వైసీపీ కార్యకర్తలు కోర్టులో కేసు వేయించారు. కోర్టులో కేసు నడుస్తునప్పటీ జార్జ్ పొలంలో వరి సాగు చేసుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో శనివారం రాత్రి తన పొలంలో వరి కోత మిషన్‌తో వరి కోత పనులు చేయిస్తుండగా పెద్దాపురం వైసీపీ కార్యకర్తలు వెన్న విజయ చక్రవర్తి (అడ్వకేట్), ఆరేళ్లి రాఘవ (వైసీపీ కౌన్సిలర్) పెదిరెడ్ల నాని, ఐతి మేరీ, కొత్తపల్లి సాయి కుమార్ మరి కొందరు జార్జ్ పై కత్తులతో దాడికి పాల్పడ్డారు. జార్జ్ విపు భాగంలో తీవ్ర గాయాలయ్యాయి. రక్తపు మడుగులో ఉన్న జార్జ్‌ను స్థానికులు పెద్దాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం కాకినాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. పెద్దాపురం వైసీపీ నేతలు తనపై దాడికి పాల్పడ్డారని ఆసుపత్రిలో జార్జ్ పోలీసులకు వాంగ్మూలం ఇచ్చాడు. అయితే జార్జ్ పై దాడి చేసిన వైసీపీ కార్యకర్తలపై గతంలో దౌర్జన్యం, కొట్లాట కేసులు ఉన్నాయి. విషయం తెలుసుకున్న పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దాపురం డీఎస్పీ శ్రీహరి రాజుతో ఫోన్లో మాట్లాడిన రాజప్ప జార్జ్ పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

తిరుమల విద్యాసంస్థలలో అవగాహన సదస్సు

విశాలాంధ్ర-రాజమహేంద్రవరం: రాజమహేంద్రవరం గ్రామీణం కాతేరులో తిరుమల విద్యాసంస్థల ప్రాంగణం నందు ఆదివారం జరిగిన అవగాహన సదస్సుకు విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి అనూహ్య స్పందన లభించిందని తిరుమల విద్యాసంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావు అన్నారు. ఈ సదస్సుకు సుమారు 15 వేల మంది హాజరయ్యారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తిరుమల విద్యాసంస్థల ఛైర్మన్ తిరుమలరావు మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో మన పిల్లలు నిలబడాలంటే స్కూల్ స్థాయినుండే ఐఐటి,నీట్ పరీక్షలకు సంబంధించిన సిలబస్ ను వారికిఅందించాలని, అప్పుడే వారు పరీక్షలలో ఎటువంటి ఒత్తిడి లేకుండా వ్రాయగలుగుతారు. చిన్నవయస్సునుండే పిల్లలు సోషల్ మీడియాకి అలవాటుపడి తమ భవిష్యత్తును పాడుచేసుకుంటు న్నారన్నారు. తమ పిల్లలు భవిష్యత్తులో ఐఐటి,ఎయిమ్స్ వంటి ప్రతిష్టాత్మకమైన జాతీయస్థాయి కళాశాలలలో విద్యనభ్యసించాలంటే స్కూల్ స్థాయినుండే ఐఐటి,మెడికల్ ఫౌండేషన్ అవసరంపై విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. తిరుమల విద్యాసంస్థల డైరెక్టర్ నున్న సరోజనిదేవి మాట్లాడుతూ పిల్లల ఎదుగుదలలో తల్లిదండ్రుల పాత్రఎంతో ఉంటుందని ముఖ్యంగా పిల్లల ఎదుగుదల, మంచి నడవడిక, అభివృద్ధిలో తల్లిపాత్ర వెలకట్టలేనిదన్నారు. తల్లిదండ్రులే వారికి రోల్ మోడల్ గా ఉండాలని, ప్రతి తల్లి తమ పిల్లలను సరైన మార్గంలో పెంచినట్లయితే సమాజమంతా ఒక కుటుంబంలా కలిసిమెలసి ఉంటుందని అన్నారు. ఈ సదస్సులో తిరుమల విద్యాసంస్థల అకాడమిక్ డైరెక్టర్ జి.సతీష్ బాబు, ప్రిన్సిపాల్ వి. శ్రీహరి, పూర్వ విద్యార్థుల తల్లిదండ్రులు పెండ్యాల బుచ్చిబాబు, సత్యనారాయణ,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు నగదు ప్రోత్సహకాలు

విశాలాంధ్ర-తాళ్లపూడి :తాళ్లపూడి మండల మానవత శాఖ అద్వర్యం లో విద్యాభివృద్ధి, ప్రోత్సహక కార్యక్రమాన్ని చేపట్టారు. పదో తరగతి ఫలితాల్లో స్కూల్ ఫస్ట్ ర్యాంకు సాధించిన 13 మంది విద్యార్థులకు మానవత ఆధ్వర్యంలో సర్టిఫికెట్, మెమోంటో, రెండు వేల రూపాయల నగదు అంద చేశారు. మానవత సేవా సంస్థ అధ్యక్షులు అంకెం సురేష్ కుమార్ అధ్యరంలో సంస్థ తరపున రూ.13 వేలు అందివ్వగా సంస్థ గౌరవ ఛైర్మన్ సింహాద్రి జనార్ధన్ మరొక రూ.13 వేలు కలిపి ఒక్కొక్క విద్యార్థికి రూ.2 వేలు చొప్పున నగదు అందజేశారు. విద్య, వైద్యం కొరకు సంస్థ అధిక మొత్తంలో ఖర్చు చేస్తుందని తెలిపారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన కోరారు. కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన తాళ్ళపూడి మండల విద్యాశాఖ అధికారి నెహ్రూజీ మాట్లాడుతూ సంస్థ ద్వారా విద్యార్థులను ప్రోత్సాహిస్తూ, విద్య, వైద్యానికి సహాయ సహకారాలు అందిస్తున్న మానవతకు కృతజ్ఞతలు తెలిపారు. మానవత సేవా సంస్థ బాధ్యులు, సభ్యులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, దాతలు, తల్లిదండ్రులు, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ప్రధానోపాధ్యాయుడు మృతి

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల నెంబర్ 1 ర్యాలి ప్రధానోపాధ్యాయులు వేగేశ్న సత్యనారాయణ రాజు(52) ఆదివారం ఉదయం ఐదు గంటల 15 నిమిషాలకు ఆత్రేయపురంలో వారి స్వగృహం వద్ద గుండెపోటుతో అకాల మరణం చెందారు. వారి మృతి పట్ల మండల విద్యాశాఖ అధికారులు యుటిఎఫ్ ఆత్రేయపురం మండల శాఖ నాయకులు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

సామూహిక కుంకుమార్చనలు

విశాలాంధ్ర - నరసాపురం: నరసాపురం మండలం ఎల్బిచర్ లో వేంచేసివున్న గంగాలమ్మ అమ్మ ఆలయంలో ఆదివారం వైభవంగా సామూహిక కుంకుమా ర్చనలు నిర్వహించి, అమ్మ వారికి ప్రత్యేక అలంకరణ చేసి విశేష పూజలు జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి అమ్మ వారిని దర్శించుకుని మెక్కుబడులు చెల్లించుకున్నారు.

మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం : ఏఎస్పీ

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : జిల్లాలో మాదకద్రవ్యాలు రవాణాతో పాటు వినియోగంపై ఉక్కుపాదం మోపుతామని ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు హెచ్చరించారు. మత్తు పదార్థాలు వినియోగం వల్ల యువత తమ బంగారు భవిష్యత్తు కోల్పోతున్నారని వివరించారు. ఆదివారం ఏలూరు 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పినకడిమి గ్రామంలో సెయింట్ డిపాల్ కళాశాలలో మాదకద్రవ్యాల విపత్తుపై 19వ (ఏ) బెటాలియన్ ఎన్ఎన్ సి వార్షిక శిక్షణ శిబిరం, ఈగల్ టీం సిబ్బంది టోల్ ఫ్రీ 1972 నెంబర్లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.సూర్యచంద్రరావుతో పాటు ఎన్ఎన్ సి కర్నూల్ అమిత్ పాండే, సుబేదార్ ఆదినారాయణ, ఏలూరు 3 టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హబీబ్ భాషా, ఈగల్ టీం ఇన్చార్జి ఆర్ఎస్ఐ ఉదయ్ భాస్కర్, సిబ్బందితో విద్యార్థిని విద్యార్థులకు మాదక ద్రవ్యాల వాడకం వలన కలిగే నష్టాలపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఏఎస్పి సూర్యచంద్రరావు మాట్లాడుతూ నేటి విద్యార్థులు రేపటి పౌరులని భావితరాల ఆరోగ్య సంరక్షణ కోసం అన్ని రకాల జాగ్రత్త చర్యలు తీసుకోవడంలో పోలీస్ శాఖ ముందంజలో ఉందని వివరించారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం యువత ఆరోగ్యాన్ని, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. మాదక ద్రవ్యాల వాడకం వల్ల తల్లిదండ్రుల ఆశలు కలలుగా మిగిలిపోతాయని, యువత భవిష్యత్ అంధకారం అవుతుందని చెప్పారు. నిషిద్ధ మత్తు పదార్థాలను సరఫరా చేసే వారి వివరాలను పోలీసులకు సమాచారం అందించాలని తద్వారా కళాశాలలో మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా నివారించగలుగుతామని చెప్పారు. డ్రగ్స్ మాఫియా ముఠాలను అరికట్టడంలో ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఎవరైనా మత్తు పదార్థాల విక్రయిస్తున్నారనే సమాచారం అందిస్తే అటువంటి వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఏఎస్పీ హామీ ఇచ్చారు. మత్తు పదార్థాలు వినియోగించిన లేదా విక్రయాలు జరిపినా ఆ సమాచారాన్ని ప్రజలు డయల్ 112 నెంబర్కు లేదా సమీప పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

ఉజ్వల లబ్దిదారుల వివరాలు సేకరించండి : జేసీ

విశాలాంధ్ర -భీమవరం: ప్రధానమంత్రి ఉజ్వల యోజన ఎల్ పి జి గ్యాస్ కనెక్షన్ పొంది వినియోగించని లబ్ధిదారుల సమాచారాన్ని సేకరించాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ తన ఛాంబర్లో జిల్లా పౌర సరఫరాల అధికారి, బిపిసిఎల్, హెచ్ పిసిఎల్, ఐఓసీఎల్ గ్యాస్ కంపెనీల ప్రతినిధులతో సమావేశమై ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం గ్యాస్ కనెక్షన్ లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉజ్వల 2.0 పథకం కింద గ్యాస్ కనెక్షన్ పొంది నాటి నుండి రెండు సంవత్సరాలుగా రీఫిల్ తీసుకోని లబ్దిదారుల జాబితాను గ్రామాల వారీగా సిద్ధం చేయాలన్నారు. జాబితాలో లబ్దిదారుడి పేరు, కనెక్షన్ తేదీ, ఎల్పిజి ఐడి, చిరునామా, మొబైల్ నంబర్ వంటి వివరాలతో సరిచూడాలన్నారు. ఇప్పటికే గుర్తించిన గ్యాస్ రీఫిల్ తీసుకొని 100 మంది లబ్దిదారులు ఉన్నారా, లేరా సమాచారాన్ని సేకరించాలని తెలిపారు. తొలుత లబ్దిదారులకు మొదటి నోటీసు జారీ చేసిన 15 రోజులలోపు వారికి సంబంధించిన గ్యాస్ పంపిణీదారుల కంపెనీకి వెళ్ళి, వారి ఈకేవైసీ ఫార్మాలిటీలు, బయోమెట్రిక్ను మళ్ళీ పూర్తి చేసుకోవాలని లబ్దిదారులకు తెలపాలన్నారు. అనంతరం ఈకేవైసీ పూర్తి చేసుకోని లబ్దిదారులు జాబితాను స్థానిక పంచాయతీ కార్యాలయంలో ప్రదర్శించి, ఆ తేదీ నుండి తదుపరి 7 రోజుల్లో ఈకేవైసీ పూర్తి చేసుకోవడానికి ఒక చివరి అవకాశాన్ని ఇచ్చే తుది నోటీసు జారీచేయాలన్నారు. ఈ వ్యవధిలోపు ఎటువంటి ప్రతిస్పందన రాకపోతే, వినియోగదారుల డేటాలో నకిలీ, మరణించిన లబ్దిదారుల కనెక్షన్లను శాశ్వతంగా నిలిపి వేయడానికి, పీఎంయువై కనెక్షన్ రద్దు చేయడానికి చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఎన్.సరోజ, హెచ్ పి సి ఎల్ సీనియర్ మేనేజర్ టి.సి వెంకటేశ్వర్లు, ఐఓసిఎల్ మేనేజరు ఎం.వి రామప్రసాద్, బిపిసిఎల్ సేల్స్ మేనేజర్ చాంద్ మండల్, తదితరులు పాల్గొన్నారు.

నస్రీన్కు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ చేయూత

- రూ.1,28,000 ఆర్థిక సాయం
- అన్ని విధాల అండగా ఉంటానని హామీ

విశాలాంధ్ర - కాకినాడ : తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరంకు చెందిన జాతీయ బాక్సింగ్ క్రీడాకారిణి షేక్ నస్రీన్కు కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ చేయూతనందించారు. చిన్నతనం నుండి బాక్సింగ్ క్రీడపై మక్కువ పెంచుకున్న నస్రీన్ కుటుంబ సభ్యులు, దాతల ప్రోత్సాహంతో ఇప్పటికే రాష్ట్ర, జాతీయ స్థాయిలో అనేక పతకాలు సాధించి ఔరా అనిపించింది. తన అసమాన ప్రతిభతో నస్రీన్ 2019లో ఉత్తమ బాక్సర్గా అవార్డు అందుకుంది. 2028లో అమెరికాలో లాస్ ఏంజెల్స్లో నిర్వహించనున్న ఒలంపిక్స్లో పాల్గొని దేశానికి పతకం అందించడమే లక్ష్యంగా సాగుతున్న నస్రీన్కు ఆర్థిక కష్టాలు చుట్టుముట్టాయి. రాజమండ్రిలో ఒక ప్రైవేట్ కంపెనీలో గుమస్తాగా పనిచేస్తున్న తండ్రి షేక్ మస్తాన్ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రం. రాబోయే రోజుల్లో జాతీయ, అంతర్జాతీయ బాక్సింగ్ పోటీల్లో పాల్గొనడంతో పాటు, ఒలంపిక్ క్రీడలకు సన్నద్ధం అవ్వాలంటే భారీగా ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కావడంతో దాతల ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తుంది. ఇందులో భాగంగా నస్రీన్ తన సోదరుడితో కలిసి శనివారం కాకినాడ క్యాంప్ కార్యాలయంలో కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ను కలిసి తన పరిస్థితిని వివరించడంతో పాటు బాక్సింగ్లో తాను సాధించిన పతకాలు, అవార్డులు, భవిష్యత్ ప్రణాళికలు వివరించి ఆర్థికంగా చేయూతనందించాలని వేడుకుంది, నస్రీన్ అసమాన ప్రతిభ, ఆర్థిక పరిస్థితి చూసి చలించిపోయిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ అప్పటికప్పుడు రూ. 1,28,000 నగదును నస్రీన్కు అందించడంతో పాటు, భవిష్యత్తులో అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. దీనిపై ఆనందం వ్యక్తం చేసిన షేక్ నస్రీన్ మాట్లాడుతూ ఇప్పటివరకు సహాయం కోసం ఎంతోమంది రాజకీయ నాయకులు, దాతలను సంప్రదించానని అయితే ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ లా ఆదరించిన వ్యక్తిని ఇప్పటి వరకు చూడలేదన్నారు. సహాయం కావాలని తలుపు తట్టిన మొదటి రోజునే ఒక సోదరుడిలా ఆప్యాయంగా మాట్లాడి ఆర్థిక సహాయం అందించడంతో పాటు భవిష్యత్తులో అండగా ఉంటానని హామీ ఇవ్వడం జీవితాంతం మర్చిపోలేనన్నారు. ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఇచ్చిన తోడ్పాటు, సహకారంతో ఈ ఏడాది మే నుండి డిసెంబర్ వరకు ఢిల్లీలో జరిగే శిక్షణా తరగతులకు హాజరవుతున్నాని, అందరి ఆశీస్సులతో వచ్చే ఒలంపిక్స్లో కచ్చితంగా పతకం సాధిస్తానని షేక్ నస్రీన్ తెలిపారు.

యువతకు ఉపాధి కల్పనకు ప్రభుత్వ కృషి

విశాలాంధ్ర - రావులపాలెం : యువతకు ఉద్యోగ అవకాశాలు, ఉపాధి కల్పనకు ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన స్కిల్ ఇండియా సౌజన్యంతో రావులపాలెం బాయ్స్ హైస్కూల్లో నిర్వహించిన సౌర విద్యుత్ వినియోగ శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంపీ హరీష్ మదూర్లతో కలిసి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న యువతకు శిక్షణా ధ్రువ పత్రాలను మరియు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. వివిధ పథకాల ద్వారా యువతకు అన్ని రంగాల్లో శిక్షణ ఇచ్చి వారికి ఉద్యోగాలు కల్పిస్తామని ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారు సంజీవ్, ఆకుల రామకృష్ణ, కవి సత్యనారాయణ రెడ్డి, గుత్తుల రాంబాబు, చిలువూరి సతీష్ రాజు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పథకాల అమలులో ఎన్డీఏ ప్రభుత్వం ఢీలా : నాగమణి

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం పథకాల అమలు చేయలేక ఢీలాపడిందని వైయస్సార్సీపి రాష్ట్ర మహిళా కమిటీ ఉపాధ్యక్షురాలు జమ్మల మడక నాగమణి ఎద్దేవా చేశారు. స్థానిక గైగలపాడు ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. చంద్రబాబు మాటలు నమ్మి మోసపోయామని గ్రహించిన ప్రజలు పథకాలు ఎప్పుడు అమలు చేస్తారు అని పడిగాపులు కాసే దుస్థితిలో రాష్ట్ర ప్రజలు ఉన్నారని విమర్శించారు. గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో నవరత్నాలలో భాగంగా అమ్మ ఒడి అనే పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. అమ్మఒడి అంటేనే ఒక భరోసా అని అంతే భరోసాగా మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఈ పథకాన్ని, తల్లులకు వారి పిల్లల చదువు కోసం జగనన్న అమ్మఒడి అని పేరుతో ప్రతి పేదరికంలో ఉన్న కుటుంబంలోని తల్లులు తమ పిల్లలను బడికి పంపేలా ప్రోత్సహించడం జరిగిందని అన్నారు. 2024 ఎలక్షన్లో కూటమి ప్రభుత్వ వచ్చిన తర్వాత అదే పథకాన్ని తల్లికి వందనం (నీకు నమస్కారం తల్లి)అని పేరు మార్చి ఆ పేరుకు ఆ తల్లులకు పంగనామాలు మాత్రం పెట్టారు అని అన్నారు. మోస పూరిత 'సూపర్ 6' హామీలతో అధికారంలోకి వచ్చి,ఒక్క హామీని కూడా అమలు చేయడం లేదని కూటమి ప్రభుత్వం పట్ల అన్ని వర్గాల ప్రజలు మరి ముఖ్యంగా మహిళలు తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నారని అన్నారు.